# పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



*ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:* డెంగ్యూ ప్రభావిత ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థను పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్ పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహ రించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధి కారులకు ఆదేశించారు. ఇబ్రహీం పట్నం మండలంలోని డబ్బా గ్రామాన్ని బుధవారం ఆకస్మికంగా తనికీ చేసి గ్రామంలో స్వయంగా తిరిగి పారి శుద్ధ్యాన్ని

2 లో..


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 01, ఆగష్టు 2024 16 పేజీలు


# పంచాయతీ పోరుకు.... సన్నాహాలు



- గ్రామాల్లో సందడి
- పోటీకి యువతలో ఆసక్తి
- ఎన్నికల కోసం నిరీక్షణ
- తేదిపై పెరుగుతున్న ఉత్కంఠ
- సీఎం ప్రకటనతో మొదలైన ఎన్నికల సందడి
- అధికార పార్టీలో పెరుగుతున్న ఆశావాహులు

*బీర్‌పూర్,ప్రభాతవార్త :* అన్ని ప్రాంతాలలో అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికలు ముగియడంతో అందరి దృష్టి స్థానిక సంస్థల పైన ఉంది.స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై గ్రామాల్లో వాడివేడిగా చర్చ సాగుతుంది.సర్పంచ్‌తో పాటు పాలకవర్గం పదవికాలం జనవరి 31తో జెడ్పిటిసి ఎంపిటిసి సభ్యుల పదవికాలం జూన్ 3వ తేదితో ముగిసింది.స్థానిక ప్రజాప్రతినిధుల పదవికాలం ముగియడంతో పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలనలో సాగుతుంది.గ్రామాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పాలన ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిన విషయం అందరికీ తెలిసిందే.అయితే ప్రజల నుండి మాత్రం ప్రజా ప్రతినిధుల పాలనే కావాలని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ వినిపిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా ఆలోచన చేస్తూ సెప్టెంబర్‌లో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నత మవు తున్నట్లు సమాచారం.కానీ ఎలక్షన్ తేది ఎప్పుడు వస్తదని ఆశావాహులు, పోటీ దారులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

2 లో..

**రిజర్వేషన్ల గందరగోళం...**

గ్రామ పంచాయతీ మండల జిల్లా పరిషత్ ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు ఉంటాయా లేక మారుస్తారా అనే గందరగోళం నెలకొంది.బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన నూతన గ్రామపంచాయతీ చట్ట ప్రకారం గత ఎన్నికల్లో రిజర్వు అయిన స్థానాలే ఈసారి కూడా ఉండే అవకాశాలు ఉన్నాయి.వచ్చే ఐదేళ్లు కూడా ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు కొనసాగుతాయని కొన్ని వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు

**బీర్‌పూర్ మండలంలో 15 గ్రామ పంచాయతీలు.....**

బీర్‌పూర్ మండలంలో కొత్తగా ఏర్పడిన చిన్న గ్రామాలను కలుపుకొని మొత్తంగా 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.పెద్ద గ్రామ పంచాయతీలోనే కాకుండా అతిచిన్న పంచాయతీలలో కూడా ఈసారి ఎన్నికలలో పోటీకి సై అంటూ ఉత్కంఠగా యువత ఆశావాహులు ఎదురుచూస్తున్నారు.గతంలో కంటే ఈసారి బీర్‌పూర్ మండలంలో పరిస్థితి భిన్నంగా ఉండే అవకాశం ఉంది.గతంలో సర్పంచులు గెలిచిన వారికి కూడా ఈసారిచాలా గ్రామాలలో ఎదురుగాలి వీస్తున్నట్లు ప్రజల్లో జరుగుతున్న చర్చ.ఇదే అదనుగా యువత మండలంలోని అన్ని గ్రామాలలో ఎలక్షన్లలో పోటీలో నిలబడి తమ సత్తా చాటాలని ఉవ్విల్లు ఉరుతున్నారు.మండలంలో అతిపెద్ద మార్పు ఒక యువ నాయకుడి చేతిలో ఉండే అవకాశం ఉంని ఆ యువ నాయకుడు కేంద్రంగా మండల రాజకీయాలు నడుస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఆ యువ నాయకుడే బీర్‌పూర్ మండల రాజకీయాలలో సంచలన మార్పులకు కేంద్రంగా మారే అవకాశం ఉందని ఎప్పటి నుండో ప్రజలలో సేవా కార్యక్రమంలో తనదైన శైలిలో జనాల హృదయాలలో మంచి స్థానం సంపాదిస్తున్నాడని స్థానిక సంస్థ

# స్వశక్తి రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- కరీంనగర్ మిల్క్ సోసైటీతో సమన్వయం చేసుకుని 1800 పాడి యూనిట్లు ఏర్పాటు
- మైక్రో ఎంటర్‌ప్రైజెస్ విస్తరణకు కట్టుదిట్టమైన చర్యలు
- స్కూల్ యూనిఫాం కుట్టు పనిలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో సిరిసిల్ల
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
- ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాంపై కలెక్టరేట్‌లో అవగాహన కార్యక్రమం

2 లో..




# అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు



- మంథని మున్సిపల్ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

*మంథని - ప్రభాతవార్త* మంథని మండలంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి పటిష్టచర్యలు తీసుకోవాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మంథని మండలంలోని వెంకటాపూర్, అడవిసోమన్‌పల్లి గ్రామాల్లోని ఇసుక రీచ్‌లను సందర్శించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఇసుక రవాణాపైన ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పరిశీలన చేయాలన్నారు. అనంతరం మంథని పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయాన్ని, మున్సి పల్ కార్యలయాన్ని, పంచాయితీరాజ్ శాఖ కార్యాలయాన్ని, ఐటీ అథితిగృహాన్ని ఆయన పరిశీలించారు.

2 లో..

# స్వశక్తి రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

మొదటి పేజీ తరువాయి

**సిరిసిల్ల బ్యూరో, జూలై 31, ప్రభాతవార్త :**

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలతో మహిళలు ఆదాయ వనరులు సృష్టించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. బుదవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ఆదాయ వనరుల కల్పన దిశగా ప్రభుత్వం రూపొందించిన పలు ప్రణాళికలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ముందుగా వివరించారు. ప్రతి యూనిట్ ఏర్పాటుకు తీసుకోవాల్సి న చర్యలు, దీని వలన కలిగే లాబాలను తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్స రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు సుమారు లక్ష కోట్ల రూపాయల రుణాలు అందించి ఆర్థికంగా వారిని బలోపేతం చేయాలని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుత సంవత్స రం మన జిల్లాలో ఉన్న మహిళా సంఘాలకు 500 కోట్ల రూపాయల రుణాలు అందించడమే



లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలను చిన్నచిన్న వ్యాపార యూనిట్ల స్థాపనకు వినియోగించాలని తెలిపారు. మహిళలు తమకు అందే రుణాలను వినియోగించి ఆదాయ వనరులను పెంచుకోవాలని కోరారు. మహిళా సంఘాలకు వివిద వ్యాపారాల ఏర్పాటు పట్ల అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందన్నారు. పాడి పశువులు, కుట్టు మిషన్ కేంద్రాలు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు, కష్టం హైరింగ్ సెంటర్స్, మొబైల్ రిటైల్ అవుట్‌లెట్స్, మిల్క్ పార్లర్స్, క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ తదితర రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర



సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం అందిస్తుందన్నారు. ప్రస్తుత ఏడాది మన జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 1800, ఈడి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 600 పాడి పశువుల యూనిట్‌ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. కరీంనగర్ మిల్క్ డైరీ యూనిట్‌తో వీరిని సమన్వయం చేస్తామని ఆసక్తి అర్హత కలిగిన మహిళా సంఘాల ద్వారా వీటిని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో 5123 మైక్రో ఎంటర్ ప్రైజేస్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని ప్రస్తుతం ఉన్న 3392 వ్యాపార యూనిట్లు విస్తరణ, 1607 నూతన వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ప్రతి మండలంలో ఉన్న వ్యాపార యూనిట్లు నడిపే మహిళా సంఘాలతో చర్చించి వారి అనుభవాలను కలెక్టర్ తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా మన జిల్లాలో 31 యూనిట్‌లు ఏర్పాటు చేసి స్కూల్ ఏకరూప దుస్తులు కుట్టించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే అవకాశం కల్పించి కుట్టే కూలీ దర పెంచడం పట్ల మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 120 ఆహార శుద్ధి కేంద్రాలు, ఐదు కష్టం హైరింగ్ సెంటర్లు, ఒక మిల్క్ పార్లర్, 4 అమ్మ క్యాంటీన్లు, ఒక ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఒక ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు లక్ష్యంగా పని చేస్తున్నామని ఆసక్తి ఉన్న మహిళా సంఘాల ద్వారా వీటిని ఏర్పాటు చేయించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సంపూర్ణ సహకారం అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఏకరూప దుస్తులు కుట్టడంలో రాష్ట్రంలోనే రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రస్థానంలో నిలిచినందుకు మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అభినందించి సత్కరించారు. జిల్లాలో 10 మీ సేవా కేంద్రాలను మహిళలచే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి, అదనపు డిఆర్‌డిఓ శ్రీనివాస్, జిల్లా సమైక్య అద్యక్షురాలు సరిత, కరీంనగర్ డైరీ డిఓ జయకర్, పశుసంవర్ధక శాఖ అదికారి రవీందర్ రెడ్డి, ఈడిఎస్ ఎస్సీ కార్పోరేషన్ స్వప్న, డిడిఎం నాబార్డ్ దిలీప్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున్, జిఎం ఇండస్ట్రీస్ బారతి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి





నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామాన్ని బుధవారం ఆకస్మికంగా తనికీ చేసి గ్రామంలో స్వయంగా తిరిగి పారిశుద్యాన్ని పరిశీలించారు. గ్రామంలోని గిరిజన వాడలో మురికి కాలువలను పరిశీలించారు. గ్రామంలో నిలువ ఉన్న డ్రెయినేజీ మురుగు నీరుని శుభ్రపరచాలని సానిటేషన్ ఎప్పటికప్పుడు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఎప్పటికప్పుడూ మురికి కాలువను శుభ్రపరచాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. గ్రామంలో తిరిగి ఆశావర్కర్లు ఇంటింటికి వస్తున్నారా, సీజనల్ వ్యాధుల పట్ల వివరాలు సేకరిస్తున్నారా అని గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి, గ్రామ మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి తడి చెత్త, పొడి చత్త సేకరిస్తున్నారా లేదా అనే విషయాలు అడిగి తెలుసుకోవాలన్నారు. అనంతరం డబ్బా గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ పంప్ హౌస్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. నీరుని ఎప్పటికప్పుడూ ఫిల్టర్ చేస్తున్నారా ఎన్ని దశల్లో వాటర్ శుభ్ర పరుస్తున్నారు, ఎన్ని పరీక్షలు చేస్తున్నారని ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. నీటిని ఎప్పటికప్పుడూ శుభ్ర పరుస్తూ సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయనతోపాటు మెట్‌పల్లి ఆర్డీవో నక్క శ్రీనివాస్, తహశీల్దార్ ప్రసాద్, ఇంచార్జ్ ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, ఎంపీఓ చంద్రశేఖర్, వైద్యాధికారి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పోరుకు సన్నాహాలు

మొదటి పేజీ తరువాయి


ఎదురుచూస్తున్నారు. గతంలో కంటే ఈసారి బీర్‌పూర్ మండలంలో పరిస్థితి భిన్నంగా ఉండే అవకాశం ఉంది. గతంలో సర్పంచులు గెలిచిన వారికి కూడా ఈసారిచాలా గ్రామాలలో ఎదురుగాలి వీస్తున్నట్లు ప్రజల్లో జరుగుతున్న చర్చ. ఇదే అదునుగా యువత మండలంలోని అన్ని గ్రామాలలో ఎలక్షన్లలో పోటీలో నిలబడి తమ సత్తా చాటాలని ఉవ్విల్లు ఉరుతున్నారు. మండలంలో అతిపెద్ద మార్పు ఒక యువ నాయకుడి చేతిలో ఉండే అవకాశం ఉంని ఆ యువ నాయకుడు కేంద్రంగా మండల రాజకీయాలు నడుస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ యువ నాయకుడే బీర్‌పూర్ మండల రాజకీయాలలో సంచలన మార్పులకు కేంద్రంగా మారే అవకాశం ఉందని ఎప్పటి నుండో ప్రజలలో సేవా కార్యక్రమంలో తనదైన శైలిలో జనాల హృదయాలలో మంచి స్థానం సంపాదిస్తున్నాడని స్థానిక సంస్థల ఎన్నికలలో బీర్‌పూర్ మండల రాజకీయాలను కచ్చితంగా శాశించే అవకాశాలు ఉన్నాయని ప్రజలు, యువత చర్చించుకుంటున్నారు.

### రిజర్వేషన్లు మారుతాయా...?

బీఆర్ఎస్ పార్టీ రెండవ దఫా అధికారంలోకి వచ్చాక 2018లో కొత్త పంచాయతీ రాజ్ చట్టాన్ని తీసుకువచ్చి అభ్యర్థుల రిజర్వేషన్లు పదేళ్ల పాటు నిర్వహించేలా చట్టం రూపొందించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారం కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టడంతో పాత విధానంలోనే రిజర్వేషన్లు కొనసాగుతాయా లేదా మార్చుతారా అని చర్చ గ్రామాల్లో జోరుగా సాగుతుంది. సర్పంచుల, వార్డు మెంబర్ల పదవి కాలం ముగిసి 6 నెలలు గడిచిపోవడంతో తాజాగా ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. అయితే పాత రిజర్వేషన్లు ప్రకారం ఎన్నిక నిర్వహిస్తారా కొత్త ప్రభుత్వం మార్పులు చేస్తుందా అనే దానిపై ఉత్కంఠతో అనుమానాలు ఉన్నాయి.

### పోటీకి సై అంటున్న నేతలు.....

ఇప్పటికే ప్రస్తుత సర్పంచులు వార్డు మెంబర్లు రిజర్వేషన్లు కొనసాగితే మరోసారి పోటీలో దిగేందుకు గ్రామస్థాయి నాయకులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రిజర్వేషన్లు మారిస్తే పెరిగిన జనాభా




ప్రతిపాదికన ఎస్సీ, ఎస్టీ బిసి జనరల్ స్థానాలకు మరోసారి రిజర్వేషన్లు ప్రకటించాలని ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రకటించిన ఓటర్ జాబితాను ప్రమాణికంగా తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణపై అధికారులు ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయనప్పటికీ ప్రభుత్వం ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తుందో ననే ఆసక్తి ఆశ వాహుల్లో నెలకొంది. అయితే ప్రభుత్వం కూడా స్థానిక సంస్థల ఎన్నికల కోసం సమయత్తమవుతున్నట్లు తెలుస్తుంది. సెప్టెంబర్ లో ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నట్లు వినిపిస్తుంది. అంతవరకు పోటీలో నిలబాలనుకునే నాయకులు యువత తమ తమ కార్యక్రమాలతో జనాలలోకి చోచ్చుకెళ్లి ఓటర్ల గొంతమ్మ కోరికలను తీర్చేందుకు పడరాని పాట్లు పడుతున్నారని ఆకట్టుకునే పనిలో పడ్డారని చర్చ నడుస్తుంది.

# అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు

మొదటి పేజీ తరువాయి

పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీరింగ్ కార్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మండలంలో పెండింగ్‌లో ఉన్న ధరణి ధరఖాస్తులను పరిష్కరించాలని తాహసీల్దార్ కార్యా లయం ఆధునీకరణకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఐటీ గెస్ట్‌హౌజ్‌లో మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. నెల రోజుల లోపు అథితిగృహం పనులు పూర్తి చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు. మంథని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కింద ప్రతిపాదించిన అభివృద్ధిపనులపైన రివ్యూ నిర్వహించారు. మంత్రి శ్రీధర్‌బాబు సూచనల మేరకు మంథని పట్టణంలో నూతన మున్సిపల్ కార్యాలయం, వెజ్ నాన్‌వెజ్ మార్కెట్, డంపింగ్‌యార్డు నిర్మాణానికి సంబంధిత అనుమతులను డిటిసిపి నుంచి త్వరిత గతిన సాధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హనుమ నాయాక్, తాహసీల్దార్ రాజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, పిఆర్ డిఈ నవీన్, ఏఈ అనుదీప్, మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండలంలో కేశవపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గా




నూతనంగా బుధవారం బాధ్యతలు చేపట్టిన కొత్తపల్లి రవి ని మర్యాద పూర్వకంగా మండల కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మొత్తం శ్రీనివాస్, గోపగోని బసవయ్య, మత్స్యగిరి స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ళ మల్లారెడ్డి, నాయకులు నాంపల్లి తిరుపతి, ఈసామోదీన్, దుర్గపు తిరుపతి, బండారు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ కి సన్మానం

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండలం కేశవపట్నం ఎస్ఐ గా నూతనంగా బాధ్యతలు




చేపట్టిన కొత్తపల్లి రవి ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఊకంటి మధు, మాజీ సర్పంచ్ కొండ్ర రాజయ్యలు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతలను కాపాడే దిశలో ప్రజలతో మమేకమై ప్రత్యేకమైన మార్పు తీసుకురావాలని ఎస్ఐని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రవి

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

మండలంలో కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐ గా కొత్తపల్లి రవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ప్రజలు సహకరించాలని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, గంజాయి, మద్యం తదితరుల వాటిపై దృష్టి సాధిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.




## ట్రైబల్‌వెల్ఫేర్ గురుకులంలో సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

*నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త*

పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల గురుకులంలో పలు తరగతులలో ఉన్న ఖాళీలు పూర్తి చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. సంగీత్ సాగర్ తెలిపారు. వరంగల్, కరీంనగర్ ఆర్సీ వోల ఆదేశాల మేరకు ఈ భర్తీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఐదవ తరగతిలో 12, 7వ తరగతిలో 1, 8వ తరగతిలో 1, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి, బైపిసిలలో 70 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ నెల 2 నుంచి 5వ తేది వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## తాటిపల్లిలో రోడ్డు ప్రమాదం.. కోరుట్లలో విషాదం

*కోరుట్ల, ప్రభాతవార్త*



జగిత్యాల మండలంలోని తాటిపల్లి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన పోతుగంటి గౌతమ్ (24) మృతి చెందాడు. పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతానికి చెందిన గౌడ సంఘ మాజీ అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్‌గౌడ్ మనువడు, పోతుగంటి సత్యనారాయణ-జ్యోతి దంపతులకు చెందిన గౌతమ్ ఇటీవల దుబాయి దేశం వెళ్లి వచ్చాడు. పనినిమిత్తం అల్లీపూర్ గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం కుటుంబ సభ్యులు తెలియడంతో చేతికి అందిన కొడుకు మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. దీంతో భీమునిదుబ్బ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అత్యాచారం కేసులలో నిందితునికి 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.5 వేల జరిమాన

**బాధిత మైనర్ బాలికకు 3 లక్షల రూపాయలు పరిహారం**

**ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు ద్వారా నిందితుడికి 6 నెలల లోపే జైలు శిక్ష**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పెగడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు కొలిపాక అంజయ్య(66) మైనర్ బాలికను అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద పెగడపల్లి పోలీస్‌స్టేషన్‌లో అప్పటి ఎస్సై సతీష్ కేసు నమోదు చేయగా డిఎస్పీలు వెంకటస్వామి,రఘుచందర్ కేసును విచారించడం జరిగింది.పోలీస్ కేసు నమోదయిన 6 నెలలలోపే ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుకు ఆధారాలు సాక్షాలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ బుధవారం నిందితుడికి 25 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 5 వేలు,బాధిత బాలికలకు 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలీసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ,న్యాయ నిరూపణ వేగవంతంగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పై కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన పిపి మల్లికార్జున్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా డిఎస్పీలు వెంకటస్వామి, రఘుచందర్,ఎస్సై సతీష్,సిఎమ్ఎస్ ఎస్సై రాజు నాయక్,కోర్టు కానిస్టేబుల్ సాగర్,సిఎమ్ఎస్ కానిస్టేబుల్స్ కిరణ్‌లను జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## జపాన్ సాంకేతికత పరిజ్ఞానానికి ఎంపికైన గొల్లపల్లి విద్యార్థిని

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

జపాన్‌లో జరిగే సాంకేతిక ప్రోగ్రాంకు గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఈరవేని రాజ్‌కుమార్ తెలిపారు.జపాన్ దేశంలో జరిగే సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించడానికి రాష్ట్రస్థాయిలో ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో 33 జిల్లాల విద్యార్థులతో రాత పరీక్ష,ఇంటర్వ్యూ ద్వారా నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబరిచిన 5గురు విద్యార్థులను ఎంపిక చేశారు.5వ స్థానంలో నిలిచిన గొల్లపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థిని కలకోట శ్రీజని,రిజర్వ్ స్థానంలో ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విద్యార్థిని అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని సుకర పోటీలకు ఎంపికవడంలో విద్యార్థిని కృషి పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉందని అన్నారు.అభినందించిన వారిలో వైస్ ప్రిన్సిపల్ నగేష్,గైడ్ టీచర్ పెద్దన్న,టీచర్లు అభినందించారు.



## నేరాలు-దారుణాలు

## పందెం కోళ్లను పట్టుకున్న పోలీసులు

**- ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్**

**- 22 పందెం కోళ్లు, షిఫ్ట్ కారు స్వాధీనం**

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*

ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకొని, వారి నుంచి షిఫ్ట్ కారు, 22 పందెం కోళ్లను స్వాధీనపరుచుకున్నట్లు ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు. మేచర్ల ఏసుబాబు, గ్యార విష్ణు, మేచర్ల కిషోర్‌లు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు జల్సాలకు అలవాటు పడి, ప్రొద్దున ముగ్గురు దొంగతనం చేసే ప్రదేశాలను ఎంచుకొని, రాత్రి దొంగతనం చేసే వాళ్లని, అదే క్రమంలో



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని కోళ్ల ఫామ్‌లోని 22 పందెం కోళ్లను ఈ నెల 26న రాత్రి ఎత్తుకెళ్లగా, బాధితుని ఫిర్యాదు మేరకు రామగుండం సిపి ఆదేశాలతో ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు టీంగా ఏర్పడి దొంగలను పట్టుకున్నారు. బుధవారం ఉదయం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, కారులో కోళ్లతో వెళ్తున్న ముగ్గురు దొంగలను పట్టుకొని అరెస్ట్ చేశారు. దొంగతనం కేసును చాకచక్యంగా చేధించిన ఎస్ఐ నరేష్, సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ నరేష్, శ్రావణ్, ఏఎస్ఐ తిరుపతి, పోలీసులు సుధాకర్ నాయక్, రమేష్, రాజ్‌కుమార్‌లకు ఏసిపి రివార్డు అందజేసి, అభినందించారు.

## క్రేను ఢీకొనడంతో యువకుడి పరిస్థితి విషమం

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*

క్రేను ఢీకొని ఓ యువకుడు అపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సంఘటన సుల్తానాబాద్ మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... బంధువుల కథనం ప్రకారం వరంగల్ ప్రాంతానికి చెందినన కుంటమల్ల గణేష్ అనే యువకుడు బొలెరో వాహనం నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం గణేష్ బొలెరో వాహనం లోడుతో మంచిర్యాలకు వెళ్తుండగా, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి స్టేజీ వద్ద తన వాహనాన్ని ఆపి లోడ్ కవర్ సరిదిద్దుకుంటున్న క్రమంలో వెనుక నుంచి వచ్చిన గర్రెపల్లికి చెందిన క్రేన్ ముందు భాగం గణేష్ తలకు తాకడంతో తలకు తీవ్ర గాయాలై చెవుల నుంచి రక్తస్రావం కావడంతో స్థానికులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## తహశీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటిన కలెక్టర్ ప్రావీణ్య

*నడికూడ,ప్రభాతవార్త:*

వనమహోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు.ఇందులో భాగంగా మొక్కల పెంపకం అవగాహన వ్యాస రచన పోటీలో గెలుపొందిన ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.నారాయణ,తహశీల్దార్ గుండాల నాగరాజు,ఆర్ఐ హేమానాయక్,ఎంపిడిఓ శ్రీనివాస్,పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల పదోన్నతులు సాధిస్తాం

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

త్వరలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి ఉపాధ్యాయులకు జేఎల్, డీఎల్‌గా పదోన్నతులు సాధిస్తామని పీఆర్టీయూ టీఎస్ జిల్లా శాఖ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్నాథ్‌రెడ్డి, ఆనంద్‌రావులు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందిన పరంకుశం శోభారాణి (స్కూల్ అసిస్టెంట్ సోషల్) పదవీ విరమణ సన్మాన మహోత్సవానికి హాజరై సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్నటువంటి 5డీఏలను, మంచి ఫిట్మెంట్‌తో పీఆర్సీ ఇప్పిస్తామన్నారు. 317జీఓ ద్వారా అదనపు క్యాడర్ స్ట్రెంట్‌తో ఏర్పడ్డ సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు తక్షణమే 5500ల పీఎస్ హెచ్‌ఎం పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం చేత క్రియేట్ చేపించి ప్రమోషన్లు ఇపి ప్తామన్నారు. ఇతర సమస్యల సాధన కోసం పీఆర్టీయూ టీఎస్ ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతుందన్నారు. అనంతరం శోభారాణి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అబ్దుల్ బాజీ, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సర్దార్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సురేఖ, యూసుఫ్‌అలీ, జయప్రద, ఉపాధ్యాయులు కృష్ణప్రవీణ్, సైపొద్దీన్, జ్యోతిలక్ష్మీ, శ్రీనివాస్, బాలాజీ గంగాధర్, కృష్ణమోహన్‌రావు, కృష్ణమాచారి పాల్గొన్నారు.



## ఎక్స్‌లెన్స్ గ్లోబల్ వికాస్ అవార్డును అందుకున్న డాక్టర్ హేమరెడ్డి

**కోరుట్ల, ప్రభాతవార్త**

అప్ని ఆస్పత్రి నిర్వాహకులు, ప్రముఖ గైనకాలజిస్ డాక్టర్ హేమరెడ్డి (నిత్యసాయి ఆస్పత్రి, మెట్‌పల్లి) ఎక్సలెన్స గ్లోబల్ ఐకాన్ సెకండ్ ఎడిషన్ అవార్డును అందుకున్నారు. 2024సంవత్సరానికి గానూ ఇన్‌ఫెర్టిలిటీ, ఆంధ్రాలజీ విభాగాల్లో విశేష సేవలు అందించినందుకు గానూ దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ అవార్డును అందుకున్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ హేమారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా ఇన్‌ఫెర్టిలిటీ, ఆంధ్రాలజీ విభాగాల్లో విశిష్టమైన సేవలను అందిస్తున్నారు. ఎంతోమంది ప్రజల సంతాన ఉత్పత్తి సమస్యలను పరిష్కరిస్తూ మెరుగైన వైద్య సేవలను అందించారు. వారి సేవలను గుర్తించిన గ్లోబల్ ఐకాన్ సంస్థ నిర్వాహకులు ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఇన్‌ఫెర్టిలిటీ, ఆం డ్రాలజీ విభాగాల్లో విశేష ప్రతిభ కనబరిచి అవార్డు అందుకున్న గైనకాలజిస్ట్ డాక్టర్ హేమరెడ్డిని పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.




## మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో బోనాలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

ఆషాడ మాసం సందర్భంగా పట్టణంలోని మున్నూరు కాపు సంఘంలో బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల సంఘ సభ్యులు పోతురాజుల విన్యాశాలు, డప్పుచప్పుల నడుమ బోనాలను పుర వీధుల గుండా ఎత్తుకొని ఆలయానికి వచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘ జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ హాజరు కాగా సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ఉపాధ్యక్షుడు బండారి శంకర్, కోరుట్ల అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి, గౌరవాధ్యక్షుడు కాసుల గంగారెడ్డి, నీలి శ్రీనివాస్, అమరేందర్, కిరణ్, రాజలింగం, శ్రీధర్, రాజేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, నాయకులు నర్స య్య, భూమయ్య, రమేష్, సత్యనారాయణ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఆవరణలో గంజాయి అనుమానితులకు టెస్ట్‌లు నిర్వహించిన పోలీసులు



**రుద్రంగి, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో గంజాయి అనుమానితులకు టెస్ట్‌లు నిర్వహించారు. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆదేశాల మేరకు గంజాయి సేవించారనే అనుమానంతో కొందరు యువకులను టెస్టులు చేశారు. గంజాయి రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా ఇటీవల ఎస్పీ అఖిల్‌మహాజన్ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు డ్రంక్ అండ్ డ్రైవ్ తరహా గంజాయి టెస్ట్ మిషన్లను అందుబాటులో ఉంచారు. గంజాయి సేవించిన వ్యక్తులను టెస్టు కిట్ల ద్వారా గుర్తించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. యువత గంజాయ, డ్రగ్స్ వంటి మత్తు పథార్థాలకు బానిస కాకుండా ఉండాలని సూచించారు. గంజాయి సేవించిన, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఇందూరి రవి, ఒదెలు తదితరులు ఉన్నారు.







## తాత్కాలిక రోడ్డు ఏర్పాటు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని మహాలక్ష్మీ అమ్మవారు, ఐదు చేతుల పోయమ్మ, పెద్దమ్మ ఆలయాలకు బోనాలతో మొక్కులు తీర్చుకోవడానికి వచ్చే భక్తుల కోసం తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన వాగులో గల రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకుపోయింది. ఈ విషయం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన వార్డు భక్తల సౌకర్యార్థం మళ్లీ ఆరోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి రాకపోకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



## ప్రజలందరికీ సమానమైన హక్కులు కల్పిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, నాయకులు

**రుద్రంగి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండల పౌరహక్కుల దినోత్సవం పురస్కరించుకొని రుద్రంగి మండలం అడ్డబోర్ తాండా గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఆర్ఐ నవీన్ ఆధ్వర్యంలో బుధవారం అధికారులు గ్రామ ప్రజలతో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. పౌరహక్కులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. కులం పేరుతో దూషించవద్దని, ఎవరైన కులవివక్ష పాటించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుధాకర్, కార్యదర్శి తిరుపతి, నాయకులు, గ్రామప్రజలు తదితరలు పాల్గొన్నారు.



## ఆహ్వానపత్రిక అందజేసిన వాల్మీకి ఆవాసం సభ్యులు

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసం సేవా భారతి నూతన భవన నిర్మాణ ఆహ్వాన పత్రికను మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ నివాసంలో వాల్మీకి ఆవాసం సభ్యులు అందజేశారు.



# కేసిఆర్ హాయంలోనే నిరంతరాయ కరెంటు

## మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

**సారంగాపూర్,ప్రభాతవార్త :**

కెసిఆర్ హాయంలోనే నిరంతరాయ కరెంటు పంటలకు నీటి సౌకర్యం ఉండేదని మాజీ జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కోనాపూర్ గ్రామంలో వరి నాట్లు వేస్తున్న రైతులను కలిసి రైతుల సమస్యలు మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరాయంగా విద్యుత్ అందుతోందానని ఋణమాఫీ జరిగిందా అని రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కెసిఆర్ హాయంలోనే నిరంతరాయంగా కరెంటు నీళ్లకు ఎలాంటి కష్టం లేకుండా ఉండేదని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ కూడా సక్రమంగా అవ్వలేదని వాపోయారు. మేనిఫెస్టోలో 4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు పెన్షన్ ఇస్తలేరని పేర్కొన్నారు. కేసిఆర్ సర్కారు బాగుందా రేవంత్ సర్కార్ బాగుందా అంటూ రైతులను అడుగగా వారు అమ్మ లాంటి కెసిఆర్ పాలననే మళ్లీ రావాలని రైతులు తెలిపారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ పాలనలో కష్టాలు తప్ప మరేంలేవని, ఏ ఒక్కటి సక్రమంగా లేదన్నారని రైతులు చెప్పినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొల్ముల రమణ, మున్నూరుకాపు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి చిట్ల రమణ, మాజీ ప్యాక్స్ చైర్మన్ సత్యంరావు, కథలాపూర్ మాజీ ఎంపిసి చైర్మన్ నాగేశ్వర్‌రావు, నాయకులు తెలు రాజు, అత్తినేని నరేష్, లింగారెడ్డి ,రాజీరెడ్డి, అలిం, వెంకటేష్, రమేష్, రాజ్‌కుమార్, రవి, రాంబాబు, రమేష్, శేఖర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం మంగేల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు రిలీజ్ అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గుర్రం రాజేష్ 22 వేలు గుర్రం గంగారాం 20 వేల చుంచు పుష్ప 18,500 మొత్తం రూ.60,500 పెద్దలు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీర్‌పూర్ మండలం మాజీ మండల పరిషత్ ఉపాధ్యాక్షులు బల్మూరి లక్ష్మణ్‌రావు చేతుల మీదుగా మంగళవారం రోజు అందించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్ని పేదలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటుందని తెలిపారు. చెక్కులు పొందిన కుటుంబాలు నిధుల మంజూరుకు కృషి చేసిన పెద్దలు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కాంగ్రెష్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## థానెలో తెలంగాణ వారి పోచమ్మ బోనాలు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

థానెలోని తెలుగు సేవా మండలి ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. స్థానిక శాస్త్రినగర్‌లోని వారి వారి ఇళ్ల వద్ద నుండి డప్పు చప్పుళ్లతో మహిళలు బోనాలు ఎత్తుకొని జానకిదేవి (పోచమ్మ) ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అమ్మ వారి ఆలయం చుట్టు ప్రదక్షిణ చేసి నైవేద్యం సమర్పించి కోళ్లకు బలి ఇచ్చి అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గుండారపు శ్రీనివాస్ మాట్లాడుతూ అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండేలా ఆశీర్వదించాలని అమ్మవారిని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎరవేని గురు, ఉపాధ్యాక్షులు శీలం భూమయ్య, కోశాధికారి గంగాధరి లక్ష్మణ్, గంగధరి శంకర్, చందు, ఏరవేని మల్లేష్, ఎరవేని శరత్, గరిగె గణేష్, గంగధరి జగన్, మహిళలు పారిపెల్లి భారతి, ఎరవేని లావణ్య, గరిగె సుప్రియ, గరిగె లలిత, మనీష, యువతీయువకులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ సెక్టార్ మీటింగ్

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని అంగన్వాడీల సెక్టర్ మీటింగ్ మండల సూపర్వైజర్ నీలిమ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూర్తి వివరాల్లోకి వెళితే సెక్టర్ మీటింగ్‌లో ఆగస్టు సిలబస్ కార్యక్రమాల గురించి చెప్పడం జరిగింది. అంతేకాకుండా నూతన విద్యా విధానంలో భాగంగా పిల్లల మేధో వికాసం శరీరంగా మానసికంగా ఎదగడానికి అంగన్వాడీ సెంటర్‌ల ప్రాదాన్యం ఎక్కువ అని అంగన్వాడీ సెంటర్‌లో ప్రీస్కూల్ సిలబస్ మార్పులు చేయడం జరిగిందని నీలిమ తెలిపారు. పిల్లలకు రెండున్నర సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రాలలో ప్లే ,ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందరూ తమ తమ పిల్లలను అంగన్వాడీ సెంటర్లకు పంపించి మానసికంగా శరీరకంగా బాల్యం నుండే బలంగా తయారయ్యేలా చేసే బాధ్యత అంగన్వాడీ కేంద్రాలదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి రిలీజ్ అయిన సిఎం రిలీఫ్ ఫండ్ మ్యాదరవేణి నిత్యకు చెందిన 60 వేల విలువ గల చెక్కును ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు మల్లారెడ్డి, జోగిరెడ్డి కాంగ్రెస్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అందించారు. నిధుల విడుదలకు కృషి చేసిన జీవన్‌రెడ్డికి కాంగ్రెస్‌పార్టీకి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



జగిత్యాల వార్త

## మున్నూరుకాపు జిల్లా అధ్యక్షుని కలిసిన బీర్‌పూర్ మండలం మున్నూరుకాపు యువకులు

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ఘనంగా సన్మానించారు. బీర్‌పూర్ మండలానికి విచ్చేసినటువంటి జిల్లా అధ్యక్షుని మున్నూరుకాపు సంఘ



యువకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మున్నూరుకాపు యువత తరపున జిల్లా అద్యక్షులు ఆధ్వర్యంలో మున్నూరుకాపుల అభివృద్ధికి కృషి చేస్తామని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘ యువకులు మ్యాడ శ్రీనివాస్, నురా వినోద్, లక్కాకుల వెంకటేష్, చెక్కపల్లి సంజీవ్, సంకుటాల జలపతి, మరిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మాదకద్రవ్యాల ఉనికిని కనుగొనడానికి పోలీస్ జాగిలాలు

### జాగిలాల పనితీరును పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఉన్న డాగ్ స్క్వాడ్‌ను జిల్లా ఎస్పీ సందర్శించి జాగిలాల పనితీరును పరిశీలించారు. నేరస్తులను పసిగడ్డంలో పోలీస్ జాగిలాలు కూడా నిరంతరం విధులు నిర్వహిస్తూనే ఉంటాయన్నారు. జిల్లాలో ఎన్నో రకాల కేసులను ఛేదించడంలో ఆధారాల సేకరణలో పోలీస్ జాగిలాల పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు. జిల్లాలో పోలీస్ జాగిలాల వాటికి సంబంధించి ఆహార, ఆరోగ్య నియమాల విషయాలలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటి సేవలను సద్వినియోగపరుచుకోవాలని డాగ్ స్క్వాడ్ సిబ్బందికి సూచించారు. పోలీస్



జాగిలాలను ఉపయోగించి మాదకద్రవ్యాల ఉనికిని కూడా తెలుసుకోవచ్చుని ఈ యొక్క జాగిలాల యొక్క సేవలను అధికారులు ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం జాగిలాలు నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది ఉన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడడం విడ్డూరం

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ రయిస్ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ ఆశ వర్కర్ల సమస్యలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కరోన సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందించిన ఆశ వర్కర్లకు ఆ సమయంలో అప్పటి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు గాని ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ గాని వారికి ఎలాంటి సహాయం చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ హయంలో ఆశా వర్కర్లకు కనీసం ఆదివారం కూడా సెలవు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే దివంగత కొమిరెడ్డి రాములు గారు తీసుకున్న చొరవతో వారికి ఆదివారం సెలవు ఇస్తున్నారని దీనిని వర్కర్లు చెప్పిన విషయం గమనించాలన్నారు. వర్కర్‌ల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని దీనిపై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడటం మానుకోవాలని సూచించారు. గత పది సంవత్సరాల టీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు దానికి నిదర్శనమే ఇటీవల జరిగిన పెద్దాపూర్ గురుకుల పాఠశాల సంఘటన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదిహేను లక్షల మంజూరు చేయించి అక్కడ స్కూల్ యొక్క మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ ఖాజా అజీమ్, బత్తుల ప్రసాద్, పొన్నాల ఎల్లేష్, పుప్పాల నగేష్, అలీం, ఆదిల్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

మహబూబాద్, మరిపెడ, కురవి, గార్ల

## మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్రశేఖర్ బదిలీపై కరీంనగర్ పట్టణంలోని



ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలకు బుధవారం రోజున రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేయటం వల్ల అపారమైన అనుభవం కలిగిందని, ఈ కళాశాలలో సిబ్బంది టీమ్ వర్క్‌తో పని చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ కే. వెంకయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్లు బిల్ల రాజేందర్, మనోజ్‌కుమార్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా ఈ కళాశాల నుంచి రికార్డు అసిస్టెంట్‌గా పని చేస్తున్న సముద్రాల అన్వేష్ కోరుట్లకు బదిలీ కాగా ఆఫీసు సబార్డినేట్‌గా పనిచేస్తున్న భూలక్ష్మి జగిత్యాలకు బదిలీ అయ్యారు.

# ఈఎస్ఐ ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూమి కేటాయించాలి

### - బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి చీ కందుల సంధ్యారాణి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూమి కేటాయించాలని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. రామగుండం తహశీల్దార్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో ఐదు వందల మందితో పెద్ద ఎత్తున నిరసన, రాస్తారోకో చేపట్టారు. దీంతో గంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. అనంతరం పోలీసులు అడ్డుకోవడంతో అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం కందుల సంధ్యారాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2018లో వంద కోట్లు ఈఎస్ఐ ఆసుపత్రికి కేటాయించిందని, గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం అలసత్వం వల్ల కేటాయించిన ఆసుపత్రికి భూభూమికేటాయించకపోవడం వలన ఎన్నో కార్మికుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్టీపీసీ, సింగరేణి, ఆర్ఎఫ్‌సిఎల్, కేశోరాం సిమెంట్ లాంటి ప్రముఖ సంస్థల్లో పని చేస్తున్న వేలాది మంది కార్యకర్తలు వారి కుటుంబాలు ప్రతి నెల నెలా ఈఎస్ఐ ఇన్సూరెన్స్ జీతం నుంచి కడుతున్నారు కానీ కార్మికులకు, కార్మి కుటుంబ సభ్యులకు ప్రమాదాలు జరిగినప్పుడు, అనారోగ్యం పాలైనప్పుడు హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రికి వెళ్లడం తప్ప వేరే గత్యంతరం లేకుండా పోయిందని, అత్యవసర పరిస్థితుల్లో మార్గం మధ్యలో ప్రాణాలు ఎన్నో పోతున్నాయని, ప్రభుత్వ అలసత్వ అమానుషం కార్మికుల ప్రాణాలపై చెలగాటం, స్థానిక ఎమ్మెల్యేకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం కార్మికులు అంటే మానవీయ కోణం లేదని అన్నారు. ఇప్పటికైనా ఈఎస్ఐ ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేరుగు హన్మంతు గౌడ్, గాండ్ల ధర్మపురి, కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, భాణాల స్వామి, మామిడాల శ్రీనివాస్, జక్కుల నరహరి, కొండపర్తి సంజీవ్, పిడుగు కృష్ణ, తోట కుమారస్వామి, పెండం సత్యనారాయణ, తడగొండ నర్సయ్య, దాసరి ఓదెలు తదితరులున్నారు.



## విగ్రహావిష్కరణకు మంత్రికి ఆహ్వానం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో నెలకొల్పిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు రావాలని రవాణ శాఖ మంత్రి



పొన్న ప్రభాకర్‌ను కలిసి గీతా కార్మిక నాయకులు వినతి పత్రాన్ని అందజేసి ఆహ్వానించారు. ఆయన వెంటనే స్పందించి వస్తానని హామీ ఇచ్చారని గీతా కార్మిక నాయకులు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రశేఖర్ గౌడ్, ఇబ్రహీంపట్నం సర్దార్ సర్వాయి పాపన్న సంఘం మండల అధ్యక్షులు నేరెళ్ళ సుభాష్ గౌడ్, డబ్బా కార్మికుల సంఘం అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, నేరెళ్ళ సత్యం గౌడ్ పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో/ప్రభాతవార్త :** తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్క తల్లికి వివరించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. జగిత్యాల జిల్లాలోని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ పథకం ద్వారా గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయిలో పోషన్ అభియాన్‌పై పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఆగస్టు మాసం మొదటివారంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ మాట్లాడుతూ ఆగస్టు 1-7 తేది వరకు గ్రామస్థాయిలో మండల స్థాయిలో పట్టణ స్థాయిలో వార్డు స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు కలిసి గ్రామాల్లో ఉండే గర్భిణీలు పిల్లలకు గృహ సందర్శనల ద్వారా తల్లిపాల ప్రాముఖ్యత పైన అవగాహన కల్పించాలని పిల్లలకు ఆహారం అందించే పద్ధతులపై అవగాహన కలుగజేస్తారని అన్నారు.



## రక్తదానం చేసిన కడారి విక్రమ్

**కాటారం, జూలై 31, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా 100 పడకల హాస్పిటల్‌లో అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీ స్త్రీకి బి పాజిటివ్ రక్తం అవసరం ఉందని వారి కుటుంబ సభ్యులు స్వయంకృషి స్వచ్ఛంద సేవ సంస్థ వారిని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ ఉన్న యువజన నాయకుడు కడారి విక్రమ్ ను సంప్రదించగా తానే స్వయంగా వెళ్లి భూపాలపల్లి 100 పడకల ఆసుపత్రిలో రక్తదానం చేసినట్లు పేర్కొన్నారు.

## షెడ్డు నిర్మాణానికి భూమి పూజ

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:** మండలంలోని అమ్మక్కపేట గ్రామంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిధులు నాలుగు లక్షల రూపాయలతో హనుమాన్ ఆలయంలో షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల బిజెపి మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి, జనరల్ సెక్రటరీ పతంగి వెంకటేష్, సుంచు రణధీర్, భూమారెడ్డి, చిన్నారెడ్డి, శేఖర్, గ్రామ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# సిసి రోడ్ల మరమ్మతులకు 10 లక్షల ప్రత్యేక నిధులు...

**- వీధి కుక్కల నివారణకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు**

**- సాదారణ సమావేశంలో 15 అంశాల తీర్మాణం**

**- సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి వెల్లడి**



***సిరిసిల్ల బ్యూరో, జూలై 1, ప్రభాతవార్త :***

వర్షకాలంలో దెబ్బతిన్న సిసి రోడ్ల మరమ్మతుల కోసం 10 లక్షల రూపాయల ప్రత్యేక నిధులను కేటాయించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ సాదారణ సమావేశం చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అద్యక్షతన నిర్వహించారు. సాదారణ సమావేశం అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను, వార్డుల అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని రూపొందించిన 15 అంశాల అజెండాను సాదారణ సమావేశంలో ప్రవేశపెట్టి పాలకవర్గ సభ్యులతో చర్చించి ఆమోదించినట్లు తెలిపారు.



ప్రధానంగా వర్షకాలంలో ఆయా వార్డుల్లో దెబ్బతిన్న సిసి రోడ్ల మరమ్మతుల కోసం 10 లక్షల ప్రత్యేక నిధులను కేటాయించినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు వీధి కుక్కల నివారణలో బాగంగా కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టే విదంగా ప్రత్యేక నిధులను కేటాయించేందుకు తీర్మాణించడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే పట్టణ అభివృద్ది ద్యేయంగా పలు అంశాలను ఆమోదిస్తూ మున్సిపల్ పాలకవర్గం 15 తీర్మాణాలు ఆమోదించడం జరిగిందని వివరించారు. ఉద్యోగలు బదిలీలలో బాగంగా సిరిసిల్ల మున్సిపల్‌కు వచ్చిన వారికి స్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లావణ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిహెచ్‌గా బాద్యతలు చేపట్టిన డాక్టర్ పంతగాని పెంచలయ్య

***సిరిసిల్ల బ్యూరో, జూలై 31, ప్రభాతవార్త :***

జిల్లాలోని ఆసుపత్రుల సమన్వయ అధికారిగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పంతగాని పెంచలయ్య బాద్యతలు చేపట్టారు. బుదవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో పెంచలయ్య బాద్యతలు చేపట్టారు. గతంలో సిరిసిల్లలో ఏరియా ఆసుపత్రిగా ఉన్న సమయంలో పెంచలయ్య మంచి సర్జన్‌గా గుర్తింపు పొందారు. అలాగే ఆసుపత్రి



సూపరిండెంట్‌గా కూడ పని చేశారు. రికార్డు స్థాయిలో ఆపరేషన్‌లు చేసిన అనుభవం కలిగిన డాక్టర్‌గా పెంచలయ్య ప్రజల్లో ఆదరణ పొందారు. ఈ సందర్బంగా డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పెంచలయ్యకు ఆసుపత్రి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఆ తరువాత సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను మర్యాద పూర్వకంగా కలిశారు.




# పోలీసు శాఖకు అందించిన సేవలు అమోఘం

**- అధికారులకు, సిబ్బంది ఎల్లప్పుడూ అండగా ఉంటాం**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

***పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.***

పోలీసు శాఖకు అందించిన సేవలు అమోఘం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఉద్దేశించి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన ముగ్గురు ఎస్ఐలను బుధవారం రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు పోలీసు అధికారులు ఎం.రాజేంద్ర ప్రసాద్, దత్తు ప్రసాద్ శర్మ, అబ్దుల్ సత్తార్‌లను వారి కుటుంబ సభ్యులతో కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించి, జ్ఞాపికలను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఉద్యోగం పదవీ విరమణ అనివార్యమని, కానీ పోలీసు శాఖలో విరమణ ఉద్యోగానికి మాత్రమేనని, వ్యక్తిత్వానికి కాదని అన్నారు. పదవీ విరమణ పొందిన అధికారులను అనంతరం ప్రభుత్వ వాహనంలో ఇంటికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఎసిపి రమేష్, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, సిసిఎస్ ఎసిపి వెంకటస్వామి, ట్రాఫిక్ ఎసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఎఓ అశోక్ కుమార్, కమిషనరేట్ పరిధి సిఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, మధు, వామనమూర్తి, సూపరింటెండెంట్‌లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్, అటవీ శాఖ అధికారులు, రామగుండం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పదవ రోజుకు చేరిన రిలే నిరహారదీక్షలు...

**- రాత్రి దీక్ష శిబిరాన్ని తొలగించిన పోలీసులు**

**- నేతన్నల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం**

**- జేఏసి నాయకుడు మూషం రమేష్**

***సిరిసిల్ల బ్యూరో, జూలై 31, ప్రభాతవార్త !***

వస్త్ర పరిశ్రమ అనుబంద సంఘాల ఆద్వర్యంలో చేపట్టిన రిలే నిరహారదీక్షలు పదవ రోజుకు చేరుకున్నాయి. బుదవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బొద్దుల బాస్కర్, గోవిందు ఉమా శంకర్, గోవిందు జనార్ధన్, సుందర పెల్లి సతీష్, బైరి మదు, వేముల సంతోష్, ఎనగందుల రాజమల్లుఉ దీక్షలు చేపట్టారు. అంతకు ముందు రాత్రి పోలీసులు దీక్ష శిబిరం టెంట్‌ను తొలగించారు. దీంతో ఎండలోనే దీక్షలు కొనసాగిస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వం పోలీసులతో అర్ధరాత్రి టెంట్, దీక్ష శిభిరాన్ని తొలగించారని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసి నాయకుడు మూషం రమేష్ మాట్లాడుతూ గత ఏడు మాసాల నుంచి కార్మికులకు, ఆసాములకు, వస్త్ర పరిశ్రమపై ఆదారపడిన వారందరికి ఉపాది లేక ఆర్ధిక ఇబ్బందులతో పదిమంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ప్రధాన సమస్యలు విద్యుత్ సబ్సిడి, బతుకమ్మ చీరల ఆర్డర్లు, కార్మికుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వానికి ఎన్నో సార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోకపోవడంతో గత పది రోజులుగా శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాము తమ హక్కుల కోసం దీక్షలు చేస్తుంటే పోలీసులతో ప్రభుత్వం దీక్ష శిభిరాన్ని తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా అందరికి ఉపాది కల్పిస్తామని, కార్మికుల హక్కులు కాపాడుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయాలని ప్రయత్నం చేస్తుంటే అణచివేయాలని చూడడం సరైన పద్దతి కాదని విమర్శించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలే తప్ప పోరాటం చేస్తున్న వారిని అణివేయాలని చూస్తే మాత్రం తమ ఆందోళనలు ఇంకా ఉదృతం చేస్తామని హెచ్చరించారు.



ప్రభుత్వం వెంటనే స్పందించి వస్త్ర పరిశ్రమపై ఆదారపడిన వారందరికి ఉపాది కల్పించాలని రమేష్ డిమాండ్ చేశారు. రిలే నిరహారదీక్షలకు జన విజ్ఞాన వేదిక అద్యక్షుడు ఆకునూరి శంకరయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, టిడిపి నాయకులు తీగల శేఖర్ గౌడ్, మచ్చ అంజనేయులు, మ్యాన వెంకటేశంలు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడెపు బాస్కర్, పంతం రవి, తాటిపాముల దామోదర్, అంకారపు రవి, మూర రాజు, మండల బాలరాజు, బండారి అశోక్, సిరిమల్ల సత్యం, గోవింద్ రవి, వెల్దండి శంకర్, వెల్దండి దేవదాస్, పిస్క మదు, బూట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని ప్రైవేటీకరిస్తే చూస్తూ ఊరుకోం

**- ప్రజా పోరాటాలతో కేంద్రం మెడలు వంచుతాం**

**- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిని ప్రైవేటీకరిస్తే చూస్తూ ఊరుకోమని... ప్రజా పోరాటాలతో కేంద్రం మెడలు వంచుతామని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సిపిఎం సింగరేణి పరిరక్షణ యాత్ర సందర్భంగా బహిరంగ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థను మనం కాపాడుకోవాలని తీవ్ర పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎందుకంటే సింగరేణి సంస్థను ప్రైవేట్ పరంగం చేస్తే సింగరేణిపై ఆధార పడిన వేలాది కుటుంబాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. దీంతోపాటు ప్రభుత్వం కూడా నష్టపోయే అవకాశం ఉందని చెప్పారు. ప్రజల అభివృద్ధి జరగాలంటే సింగరేణి సంస్థను మనందరం కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని విరమించుకోవాలని, లేని పక్షంలో అన్ని వర్గాల వారిని కలుపుకొని పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అధ్యక్షత వహించగా, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింగ రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.ముత్యం రావు, వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరీ, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు జ్యోతి, శంకర్, గణేష్, కొమురయ్య, ఎం.శ్రీనివాస్, రవీందర్, అశోక్, మం చిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, బిక్షపతి, నర్సయ్య, నాగమణితోపాటు తదితరులున్నారు.





# నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- అక్రమ ఇసుక రవాణా జరిమానా పెంపు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇసుక రవాణాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.వి.శ్యాంప్రసాద్ లాల్, డిసిపి ఎం.చేతనలతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని 18 ఇసుక రీచ్‌లను ఎన్‌జిటి మే 31, 2024న ఇచ్చిన ఆదేశాల మేరకు మూసివేయడంజరిగిందని అన్నారు. మన జిల్లాలోని ఖమ్మంపల్లి ఇసుక రీచ్ వారం రోజులలో ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అక్రమ ఇసుక రవాణా నిర్వహిస్తూ పట్టుబడిన ట్రాక్టర్‌లకు విధించే జరిమానాలను 5వేల రూపాయల నుంచి 25వేల వరకు, లారీలకు విధించేర జరిమానాని 50వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతూ జిల్లా స్థాయిలో సాండ్ కమిటీ సమావేశం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ చట్టం అమలుకు సంబంధించి కలెక్టర్ అధికారులతో చర్చించారు. వృద్ధాప్యంలో తమ సంరక్ష చూడటం లేదంటూ వృద్ధులు అందజేస్తున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని తహశీల్దార్‌లు, పోలీసు అధికారులు సం యుక్తంగా కేసులను పరిశీలించి, చట్ట ప్రకారం వృద్ధాప్యంలోని తల్లిద ండ్రులకు మెయింటెనెన్స్ ఇప్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మైనింగ్ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్, జిల్లాసంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, ఎసిపిలు, మైనింగ్ కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులున్నారు.





# సింగరేణి పరిరక్షణ కోసం ఎఐటియుసి కట్టుబడి ఉంది

**- గుర్తింపు సంఘంగా నాలుగు సంవత్సరాలతో సర్టిఫికేట్ ఇవ్వాల్సిందే**

**- ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి పరిరక్షణ కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కట్టుబడి ఉందని, అన్ని యూనియన్‌లను కలుపుకొని ఎఐటియుసి పోరాటం చేస్తుందని యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జులై 1న హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో బిఎంఎస్ మినహా అన్ని యూనియన్‌లు హాజరయ్యాయని, ఈ సమావేశంలో అన్ని యూనియన్‌లు కలిసి సింగరేణి సంస్థ రక్షణ కోసం, బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారని తెలిపారు. కానీ జులై 5న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద జరిగిన ధర్నాలో ఎఐటియుసి పాల్గొందని, కొన్ని యూనియన్ పాల్గొన్నప్పటికీని మరికొన్ని యూనియన్‌లు పాల్గొనలేదని ఆయన అన్నారు. సింగరేణిలో కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న ఎఐటియుసితోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సింగరేణి గుర్తింపు కాలపరిమితికొన్ని యూనియన్‌లు రెండు సంవత్సరాలు ఉండాలని అంటున్నాయని, గతంఒల గెలిచిన సంఘం నాలుగు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల ఉన్న నోరు మెదపని కొన్ని సంఘాలు ఎఐటియుసి గెలవగానే రెండు సంవత్సరాలు అంటున్నారని, గుర్తింపు సంఘంగా నాలుగు సంవత్సరాలతోనే సర్టిఫికేట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు పత్రం ఇవ్వకున్నా కార్మికుల సమస్యలపై ఎఐటియుసి పోరాడుతూనే ఉంటుందని అన్నారు. బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ సింగరేణికి రక్షణపై లేదని, దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఎస్‌పిపి పేరుతో ఎల్లో, రెడ్ కార్డుల విధాన్ని అమలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఎఐటియుసి గెలిచిన తరువాత 1200 వంద పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్‌లు ఇప్పించామని, నాసి రకం వస్తువులను వాడొద్దని చెప్పామని అన్నారు. నాణ్యమైన షూలు సరఫరా చేయాలని కోరారు. పని స్థలాల్లో రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, మాదన మహేష్, రంగు శ్రీనివాస్, ఎం.ఎ.గౌస్, ఎస్.వెంకట్ రెడ్డి, దొంత సాయన్న, పి.నాగేందర్, గుర్రం ప్రభుదాస్, బలుసు రవి, బండి మల్లేష్, వేముల అశోక్, ఆకునూరి శంకరయ్య, పులి రవి, బుడిమె సమ్మయ్య తదితరులున్నారు.

# ఇంటింటికి ఫీవర్ సర్వేలు చేయాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించి అనుమానం వస్తే డెంగ్యూ పరీక్షలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.జిల్లా స్థాయి మండల వైద్యాధికారి అధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎంపివో,ఎంపిడివో,మండల వైద్యాధికారి,పిహెచ్‌సి ఆశ వర్కర్ సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మండలాల వారీగా సీజన్ వ్యాధుల పట్ల డెంగ్యూ కేసులపై మండల ప్రాథమిక ఆసుపత్రిలో నమోదైన డెంగ్యూ ఫీవర్ కేసులపై ఆరా తీశారు.క్షేత్రస్థాయిలో కేసులు వివరాలు తెలుసుకోవాలని ఆశ వర్కర్ ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేయాలని,గ్రామ పంచాయతీలు ఇంటింటికి చెత్త ట్రాక్టర్లు వెళ్లి సేకరించాలని డ్రైనేజీ శానిటేషన్ నిత్యం జరపాలని పరిశుభ్రతపై గ్రామ సెక్రెటరీలు మెరుగుపరచాలని సూచించారు.కొడిమ్యాల,కథలాపూర్,కీలగడ్డ పిహెచ్‌సిలు 80 డెంగ్యూ కేసులు నమోదయ్యాయిన తెలిపారు.సమయానికి రానీ పంచాయతీ సెక్రెటరీలపై సస్పెండ్ చేయాలని ఎంపిడివోలకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి,డిపివో,రఘువరన్ జిల్లా సంబంధి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితానికై మొక్కలు నాటాలి

**- నాటి మొక్కను సంరక్షించడం మనందరి బాధ్యత**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- ఘనంగా 75వ వన మహోత్సవం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పర్యావరణ హితానికై మొక్కలు నాటి, భావి తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆవరణలో పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పోలీసు అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈచ్ వన్ ప్లాంట్ వన్ అనే నినాదంతో మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తీసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహద పడుతుందని చెప్పారు. భావి తరాలకు సమతుల్య వాతావరణం, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, ఇతరులతో కూడా మొక్కలు నాటేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరిఖని ఎసిపి రమేష్, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, సిసిఎస్ ఎసిపి వెంకటస్వామి, ట్రాఫిక్ ఎసిపి నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సురేంద్ర, ఎఓ అశోక్ కుమార్, కమిషనరేట్ పరిధి సిఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, మధు, వామనమూర్తి, సూపరింటెండెంట్‌లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి పవన్ రాజ్, గౌస్, అటవీ శాఖ అధికారులు, రామగుండం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయండి

**-అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**
**-పూర్తి అయిన వాటిని లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేపట్టాలి**
**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**
**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై సమీక్ష**

కరీంనగర్,ప్రభాతవార్త:

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై అధికారులు తహసిల్దార్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో జిల్లాకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని మంజూరయ్యాయి.. ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేవారు. ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి. వాటి గల కారణాలు ఏంటి.. అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. గతంలో జిల్లాకు 6744 ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో 4913 ఇండ్లకు అగ్రిమెంటు జరిగిందని చెప్పారు. ఇంకా ప్రారంభించనీ ఇండ్ల నిర్మాణానికి వెంటనే పనులు చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. చివరి దశలో ఉన్న ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన చిన్న, చిన్న పనులు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికారులు తరచూ పనులను పరిశీలిస్తూ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కే.మహేశ్వర్, రమేష్‌బాబు, హౌసింగ్ ఎస్ఈ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## అత్యుత్తమ సేవలతోనే మంచి గుర్తింపు

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే అధికారులకు మంచి గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ శ్వేత హోటల్లో జరిగిన పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బండారు నరేంరద్ పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నరేందర్ అత్యుత్తమంగా పనిచేసి మంచి గుర్తింపు సాధించారని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి, అధికారులు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. నరేందర్ దంపతులను జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది నరేందర్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సీపీఓ కొమురయ్య, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నరేందర్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని గన్నేరువరం పోలీస్ స్టేషన్‌ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్‌గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన హరికిషన్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ శాతావాహన యూనివర్సిటీ పరిపాలన విభాగం సూపరింటెండెంట్ హరికిషన్ పదవీవిరమణ కార్యక్రమంను బుధవారం నిర్వహించినట్లు ఒక ప్రకటనలో యూనివర్సిటీ అధికారులు తెలిపారు.. సుమారు 33 సంవత్సరాలు పనిచేసి హరికిషన్ పదవీవిరమణ చేశారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వరప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా హరికిషన్ చేసిన సేవలు కొనియాడారు. హరికిషన్‌ను విశ్వావిద్యాలయం ఇంచార్జి వైస్ ఛాన్సలర్ సురేంద్ర మోహన్ అభినందించారు. వృత్తి పట్ల నిబద్ధతో పనిచేసే వ్యక్తిగా గుర్తింపు పొందదని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు.. ఈ కార్యక్రమంలో విశ్వావిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.



## కరీంనగర్ స్పెషల్ ఎసిబి కోర్టు సంచలన తీర్పు

**-అవినీతికి పాల్పడిన ఇన్‌స్పెక్టర్‌కి జైలు శిక్ష**

కరీంనగర్,ప్రభాతవార్త:



కరీంనగర్ స్పెషల్ ఎసిబి కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. ఓ కేసులో నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచే విషయంలో లంచం ఇవ్వాలని డిమాండ్ చేసి ఏసీబీకి పట్టుబడిన ఇన్‌స్పెక్టర్‌కు జైలు శిక్షతో పాటు, జరిమానను కరీంనగర్ ఏసీబీ స్పెషల్ కోర్ట్ విధించింది..బుధవారం కరీంనగర్ స్పెషల్ ఎసిబి కోర్టు న్యాయమూర్తి కుమార్ వివేక్, కేసు పూర్వాపరాలు పరిశీలించి తుది తీర్పును వెలువరించారు.. అందులో ఇన్‌స్పెక్టర్ చింతల లచ్చన్నకు అవినీతి నిరోధక చట్టం 1988 ప్రకారం ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. ఏసీబీ స్పెషల్ కోర్ట్ పీపీ కిషోర్ కుమార్ ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు. ఈ కేసు పుర్వాపరాల ప్రకారం అప్పటి ఆదిలాబాద్ జిల్లా వాంకిడీ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెంబర్ 14/2013లో నిందితునిగా ఉన్న ఉప్పల కృష్ణను జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించేందుకు అప్పుడు ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న చింతల లచ్చన్న రూ.10వేలు డిమాండ్ చేశారు. నిందితుని తల్లి ఉప్పల శశికళ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. అప్పుడు ఉన్నా కరీంనగర్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకుంటుండగా ట్రాప్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన ఛార్జిషీట్‌ను ఇన్‌స్పెక్టర్ రమణ మూర్తి కోర్టులో దాఖలు చేయగా, ప్రస్తుతం ఈ కేసు ఐఓగా ఇన్‌స్పెక్టర్ కృష్ణ కుమార్ వ్యవహరిస్తున్నారు. 2013లో జరిగిన ఈ ఏసీబీ ట్రాప్‌కు సంబంధించిన తీర్పుపై ప్రత్యక్ష్య సాక్షుల నుండి సేకరించిన వాంగ్మూలాలు, ఏసీబీ అధికారులు కోర్టు ముందు ఉంచిన ఆధారాలను పరిశీలించిన కోర్టు ఈ మేరకు తీర్పును వెలువరించింది. చింతల లచ్చన్నకు జైలు శిక్షతో పాటు, రూ.20వేల జరిమానా కూడా విధించింది.

## చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కరమని, పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు తాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి అధికారులు, సిడిపివోలు, మెడికల్ ఆఫీసర్లతో తల్లిపాల వారోత్సవాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి అంగన్వాడీ సెంటర్‌లో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ల్లిపాలు రెండు సంవత్సరాల వరకు వీలైనంత ఎక్కువ కాలం చిన్నారులకు ఇప్పించాలని, తల్లిపాలతోనే వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. శుక్రవారం గ్రామసభల నిర్వహణపై మహిళలతో కలిసి అంగన్వాడీ సెంటర్‌ల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తల్లిపాల వారోత్సవాలను గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జెడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, మెప్మా పీడీ రవీందర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందినటువంటి విద్యార్థికి ప్రశంసా పత్రము రావడం పట్ల బుధవారం సంతోషం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసినటువంటి విలేకకరుల సమావేశంలో ముఖ్యఅతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ క్రీడల్లో హాకికి ప్రత్యేక గుర్తింపు ఉందని, చాలా సాధన అవసరమని అన్నారు. ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు కేరళాలోని కొల్లం ప్రాంతంలో నిర్వహించిన జూనియర్ హాకీ పోటీలలో పాఠశాలకు చెందిన టి.శశాంక్ 10వ తరగతి అద్భుతంగా ఆడి టీమ్ సభ్యుల్లో ఒకకడైన అతనికి కాంస్య పతకాన్ని ప్రధానం చేయడమే కాకుండా మెరిట్ సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, కోచ్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టాస్ నందు ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు అడ్మిషన్ నోటిఫికేషన్

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

ఓపెన్ పదవ తరగతి, ఓపెన్ ఇంటర్ మీడియట్‌కు అడ్మిషన్లు ఆగస్టు 9వ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు జరుగునని, అడ్మిషన్ పొందిన వారికి కరీంనగర్ జిల్లా కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అక్టోబర్ నెల నుండి ప్రతి ఆదివారం కాంటాక్ట్ క్లాసులు నిర్వహిస్తారని పాఠశాల ఏఐ కోఆర్డినేటర్ ఎలుగం మహేశ్వర్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మరిన్ని వివరాలకు కొత్తపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాశాలలో సంప్రదించాలని, లేదా 9492459884 నెంబర్‌కి ఫోన్ చేసి తెలుసుకోవాలని పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లే ఎక్కువ శాతం ప్రమాదాలు

## రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*






ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్లేరోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు బాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్‌లో హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోంది అని పోలీస్ శాఖ ఎన్ని చర్యలు చేపట్టిన ప్రజలు కూడా భాగస్వామ్యం అయితేనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని అన్నారు.జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిదిలో హెల్మెట్ ఆవశ్యకత సీట్ బెల్ట్ ధరించడం,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,డ్రంక్ అండ్ డ్రైవ్,ఓవర్ స్పీడింగ్,డెంజరస్ డ్రైవింగ్ నుండి ఓవర్ టేక్ చేయడం వీటిపైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారణకు జిల్లాస్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ రోడ్ సేఫ్టీ బ్యూరోని ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటు రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఈ విభాగం పరిశీలించి రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు,నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ విభాగం అధికారులు నివేదిక అందజేస్తారని అన్నారు.జిల్లాలో ఉన్న 44 బ్లాక్ స్పాట్స్‌ను పంచాయతీ రాజ్,ఆర్ అండ్ బి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణపై దృష్టి సారిస్తున్నామని అన్నారు.వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో వీలైనంత వరకు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని ట్రాఫిక్ నియమాలు పాటించాలని,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.ఈ సందర్బంగా వాహనదారులకు హెల్మెట్‌లను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘుచందర్,టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్,ఎస్ఐలు తిరుపతి,సుధీర్‌రావు,ట్రాపిక్ ఎస్సైలు రామచంద్రం,మల్లేష్,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.




# అక్రమ ఇసుక డంపుల పట్టివేత

*మానకొండూర్ సీఐ సదన్‌కుమార్*



మానకొండూర్, ప్రభాతవార్త : మండలంలో అక్రమ ఇసుక రవాణా చేసిన ఇసుక డంపుల నిల్వచేసిన వారిపై చర్యలు తప్పవని మానకొండూర్ సీఐ గడ్డం సదన్‌కుమార్ బుధవారం తెలిపారు. మండల పరిధిలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో అక్రమంగా ఇసుక డంపులు నిలువ చేశారని, గ్రామస్థుల సమాచరం మేరకు స్థానిక పోలీసులు దాడులు చేపట్టి ఇసుక డంపులను స్వాధీనం చేసుకొని మైనింగ్ అధికారులకు అప్పగించినట్లు మానకొండూర్ సీఐ సదన్‌కుమార్ తెలిపారు. పట్టుబడ్డ ఇసుక డంపులు సుమారు 40ట్రాక్టర్ల వరకు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా చేసిన ఇసుక డంపులు నిల్వచేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# ఉద్యోగంలో చేసిన సేవలు స్థిరస్థాయి గుర్తింపు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవి విరమణ పొందుతున్న ఎఎస్సైలు ప్రభాకర్‌రెడ్డి,హసన్ మహమ్మద్‌లను శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పదని అన్నారు.విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్బంగా గుర్తు చేస్తూ వారి అనుభవం,సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్పూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.అనంతరం



పదవి విరమణ పొందిన అధికారులను పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్‌తో ఘణంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు,రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు కిరణ్,వేణు,పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు మానకొండూర్ సీఐ సదన్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని చెరువుకట్ట వద్ద టీఎస్ 08యుఎల్ 9183గల టిప్పర్‌ను పట్టుకొని డ్రైవర్, ఓనర్ మల్లేశం, మల్లేష్ ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకొని డ్రైవర్, ఓనర్ అనిల్, సంపత్ అనే ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# బాధ్యతలు స్వీకరించిన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ కె.రామకృష్ణ బుధవార బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్బంగా మహిళా డిగ్రీ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ వై.సత్యనారాయణ రామకృష్ణకు పూలబొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు.కాగా ప్రస్తుత ఇంచార్జీ ప్రిన్సిపల్ వై.సత్యనారాయణ కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీ అయ్యారు.అంతకుముందు జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాల అద్యాపకులు రామకృష్ణకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.




# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## అనుమల్ల కృష్ణ హరి బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిల్లా ఉపాధ్యక్షులు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



గతంలో దాదాపు 5 సంవత్సరాల క్రితం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించినట్లు స్థలాన్ని కూడా చూపెట్టారు.కానీ స్థానికంగా ఉన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని,కేవలం పాత్రికేయ మిత్రులను ఎలక్షన్ల మందం వాడుకోవడం కొరకు ప్లాట్లు కేటాయించినట్లుగా చెప్పి వాడుకొని వారిని పట్టించుకోవడం లేదని చాలా బాధాకరమని అన్నారు.

# బోనాల వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల మహా మేరు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాల పండుగ కార్యక్రమం నిర్వహించగా ఈ వేడుకల్లో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి పాల్గొన్నారు.ఈ సందర్బంగా మేరు సంఘం కార్యవర్గ సభ్యులు చైర్‌పర్సన్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ దాసరి లావణ్య,ములస్తము లలిత,మునీంధర్,సీనియర్ నాయకుల గాజుల రాజేందర్,మేరు సంఘ అధ్యక్షులు మల్లేశం,కార్యవర్గ సభ్యులు,గాజుల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శిశువుకు తల్లి పాలే శ్రీ రామ రక్ష

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

శిశువుకు తల్లి పాలే శ్రీ రామ రక్ష అని, తల్లి పాల ప్రాముఖ్యతపై వారోత్సవాల కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆగస్టు 1 నుంచి ఆగస్టు 7 వరకు తల్లి పాల వారోత్సవాలలో భాగంగా ప్రతి రోజూ చేపట్టే కార్యక్రమాలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 1న ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, ఆగస్టు 2న జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో పర్యటించి, పుట్టిన బిడ్డలకు గంటలోపు అందించే ముర్రె పాల విశిష్టత వివరించాలని, ఆగస్టు 3న అంగన్‌వాడీ కేంద్రాలలో అన్నప్రాశనలు ఏర్పాటు చేసి, పిల్లలు, గర్భిణీ స్త్రీలు అందించాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని, ఆగస్టు 5, 6న గర్భిణులు, బాలింతల ఇండ్లకు వెళ్లి తల్లి పాల ప్రాముఖ్యత వివరించాలని, 7న శివ శక్తి మహిళా సంఘాలకు తల్లి పాల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశం నిర్వహించాలని అన్నారు. ఈసమావేశంలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

# సింగరేణి భవిష్యత్‌ను కాపాడాలన్న దృష్టిలో చూడని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## - గోదావరిఖనిలో కొనసాగిన సిపిఎం సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటాదారులుగా ఉండి కూడా సింగరేణికి భవిష్యత్ లేకుండా చేస్తున్నారని, కేవలం వారు సింగరేణి ద్వారా వచ్చే డివిడెంట్ అనే లాభాలను తీసుకోవడంలో చూపే శ్రద్ధ కొత్త బొగ్గు బ్లాక్‌లను కేటాయించి, భవిష్యత్‌ను కాపాడి మరికొంత మందికి ఉపాధిని కల్పించాలనే దృష్టితో చూడటం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, భూపాల్, ఆసాలు అన్నారు. సింగరేణి పరిరక్షణ సిపిఎం బస్సు యాత్ర గోదావరిఖనిలో బుధవారం కొనసాగింది. ముందుగా మున్సిపల్ చౌరస్తా వద్ద బస్సు యాత్ర బృందం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిఅర్పించారు. అనంతరం బైక్ ర్యాలీతో బస్సు యాత్ర బృందం బయలు దేరి వెళ్లి, జిడికె 2వ గనిపై ఉదయం 7గంటలకు, ఏరియా వర్క్‌షాప్‌లో 9గంటలకు కార్మికులను కలుసుకొని, సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు అసెంబ్లీలో కూడా సింగరేణిపై చర్చించడానికి సైతం వెనకడుగు వేస్తున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా సింగరేణిపై ఎంత ప్రేమ ఉన్నదో తెలుస్తుందని, అందుకని వెంటనే బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా ఏక వాక్య తీర్మాణం చేసి, కేంద్రానికి పంపిస్తే కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌ల వైఖరి తెలుస్తుందని అన్నారు. మరోవైపు గత ప్రభుత్వం బకాయిలనను వాడుకుంటూ ఈ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు దాటిన ఇప్పటి వరకు ఆ బకాయిలను ఇప్పించడానికి ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, కార్మికులకు ఇచ్చిన హామీలైన అలవెన్స్‌లపై ఐటి మాఫీ, మారు పేర్ల మార్పు పథకాలను ఇప్పటి వరకు అమలు చేయడం లేదని, కనీసం ఇప్పటి వరకు లాభాల వాటా ఎందుకు ప్రకటించడం లేదని అడుగలేని స్థితిలో ప్రజాప్రతినిధులున్నారని అన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణకై ఈ బస్సు యాత్ర చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పి.రాజారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహ రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.ముత్యం రావు, ఎ.మహేశ్వరీ, వి.కుమారస్వామి, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు మెండే శ్రీనివాస్, ఆరెపల్లి రాజమౌళి, ఆసరి మహేష్, ఎస్.కె.గౌస్, దాసరి సురేష్, సానం రవి, వంగల రాములు, పి.శ్రీనివాస రావు, ఎ.శంకరన్న, పి.సమ్మయ్య, వంగల శివరాంరెడ్డి, నంది నారాయణ, గోళం సాయికృష్ణ, ఈ.సాగర్, శశి కిరణ్, పి.శ్రీనివాస్, జనార్ధన్, బైక్ ర్యాలీలో వంద మంది కార్యకర్తలున్నారు.





# కేంద్ర బిజెపి బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలి

## - సింగరేణి సంస్థను పరిరక్షించుకుందాం

## - సిపిఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కేంద్ర బిజెపి బొగ్గు గనుల వేలాన్ని రద్దు చేయాలని, సింగరేణి సంస్థను పరిరక్షించుకుందామని సిపిఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ



యాత్ర పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు., ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న బొగ్గు గనుల వేలాన్ని వెనక్కి తీసుకోవాలని, తెలంగాణ కొంగు బంగారంగా ఉన్నటువంటి సింగరేణి సంస్థను బడా కార్పొరేట్ శక్తులకి అప్పన్నంగా అప్పజెప్పే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని, సుమారు 75వేల మంది కార్మికులు పని చేస్తున్న సింగరేణి ప్రైవేట్ పరం చేసి కార్మికులను తెలంగాణ ప్రజలను మోసం చేసే ప్రయత్నం బిజెపి చేస్తుందని, సిపిఎం ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి ఆగస్టు 5 వరకు సింగరేణి పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరుగుతుందని, ఈ యాత్ర బెల్లంపల్లిలో జూలై 29న ప్రారంభమై ఈ నెల 31న గోదావరిఖనికి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూడిద రామస్వామి, శ్రీనివాస్, అనిల్, స్వామి, వెంకటేష్, స్వరూప తదితరులున్నారు.

# మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన దాసరి శివాజీ ఏడాది క్రితం విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, మృతుని కుటుంబానికి చిన్న నాటి స్నేహితులు బాసటగా నిలిచి చేయూతనిచ్చారు. శివాజీ 10వ తరగతి చదువుతున్న నాటి తోటి విద్యార్థులు అప్పన్నపేటకు చెందిన వారు రూ.20వేలు, బ్రాహ్మణపల్లి వాసులు రూ.25వేలు జమా చేశారు. రూ.45వేలు శివాజీ కూతురు పేరిట ఫిక్స్డ్ డిపాజిట్ చేసి గురువారం కుటుంబ సభ్యులకు అందించారు. చేయూత అందించిన వారిలో అప్పన్నపేట, బ్రహ్మణపల్లి మిత్రులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిని పలువురు అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకొని, ఆపదలో ఉన్న వారికి తోటి వారు సహాయ పడాలని సూచించారు.



# సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలను పరిష్కరించాలి

## - ఎస్ఎఫ్ జిల్లాకార్యదర్శి జిల్లాల ప్రశాంత్

## - డిఎస్‌సిడిఓకు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సంక్షేమ హాస్టల్స్‌లో సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ జిల్లాకార్యదర్శి జిల్లాల ప్రశాంత్ డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించాలని జిల్లా డిఎస్‌సిడిఓకు బుధవారం ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో సీజనల్ వ్యాధులు పెరుగుతుండటంతో విద్యార్థులు అనారోగ్యాల భారీన పడుతున్నారని, వెంటనే హాస్టల్స్‌లో జిఎన్ఎం ఎఎన్ఎం లాంటి వైద్యాధికారులను ఏర్పాటు చేసి, విద్యార్థులకు వెంటనే సకాలంలో వైద్యాన్ని అందించాలని వారు తెలిపారు. విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, బెడ్లు ఇవ్వాలని, శానిటరీ, దోమల తెరలను ఏర్పాటు చేయాలని వారు అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ బాలుర కాలేజీ హాస్టల్ శిథిలా వ్యవస్థలో ఉందని, అధిక వర్షపాతం ఏర్పడితే ఆ యొక్క హాస్టల్ గదుల్లోకి వర్షపు నీరు వెళ్లి నిల్వ ఉంటున్నాయని, పైకప్పు పెచ్చులు మొత్తం ఊడిపోవడం వల్ల ఎప్పుడూ కుప్పకూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ చదువులను కొనసాగిస్తున్నారని, జిల్లా కేంద్రంలో బాలికల కాలేజ్ హాస్టల్ లేకపోవడం వల్ల దూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటున్నటువంటి విద్యార్థినీలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే జిల్లా కేంద్రంలో ఎస్సీ బాలికల కాలేజీ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్ సమస్యలను గుర్తించి, సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వినతి అందించిన వారిలో నాయకులు గద్దల సిద్ధార్థ్, రోషన్, రాహుల్, శశిధర్, యశ్వంత్ తదితరులున్నారు.



# డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణాలు పూర్తి చేయాలి

**ఆర్నకొండలో డబుల్ బెడ్‌రూమ్‌లను లబ్ధిదారులకు స్వాదీనం చేయాలి**

**బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**



చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణంలోని చొప్పదండి, ఆర్నకొండలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలని ఆర్నకొండలో పూర్తైన ఇండ్లను లబ్దిదారులకు స్వాదీనం చేయాలని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణతో కలిసి ఆర్నకొండలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాలకుల నిస్క్రయ పరత్వం వలన చొప్పదండి ఆర్నకొండలో డబుల్ బెడ్‌రూమ్‌లు నిర్మాణం పూర్తి కాక, వినియోగంలోకి రాక వెచ్చించిన పన్నీరుగా మారిందని అన్నారు. 169 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అర్దాంతరంగా ఆగిపోయిందని గత ఎనిమిది నెలలుగా డబుల్ బెడ్‌రూమ్ ల పురోగతి గురించి రివ్యూ చేయడానికి జిల్లా మంత్రికి, కలెక్టర్ సమీక్ష చేయడనికి సమయం ఉండక పోవడం శోచనీయమని అన్నారు. ఒకవైపు వరసగా కురుస్తున్న వర్షాలతో ఇల్లు లేని లబ్దిదారులు తాటిపత్రిల క్రింద కూలిన ఇండ్లలో గుడిసెలలో నానా అగచాట్లు పడుతూ ఉంటే మరోవైపు సగం పూర్తైన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మేకలపాకలుగా పశువుల కొట్టాలుగా మారడం చూసిన ప్రజల గుండెలు తరుక్కుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్నకొండ నిర్మాణం పూర్తయి లబ్దిదారులకు నంబర్లు కూడా కేటాయించబడ్డ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కేవలం కరెంటు కనెక్షన్ నల్లా కనెక్షన్ ఇప్పించకపోవడం వలన లబ్దిదారులు అందులో నివాసం ఉండలేకపోతున్నారని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం తక్షణము స్పందించి సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో నిరుపేద డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారుల పక్షాన భారతీయ జనతా పార్టీ క్షేత్రస్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చొప్ప దండి పట్టణ అద్యక్షులు బత్తిని ప్రశాంత్, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మాజి అసెంబ్లి కన్వీనర్ మొగిలి సారయ్య, ప్రధాన కార్యదర్శులు గొల్లగట్టయ్య, చిల్ల శ్రావణ్, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, పాకాల మహేష్, దండె వెంకటేష్, ఎరుకల తిరుపతి గౌడ్, అమరగాని రాజు, దామెర మధుసుదన్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, మ్యాకల రాములు, జక్కుల అంజయ్య,మొగిలి మహేష్, శంకర్, గొల్లపల్లి మునిందర్, లబ్దిదారులు మల్యాల కొండయ్య, జక్కుల పాపయ్య, శ్రీనివాస్, వెంకటవ్వ, రాజవ్వ, కాదాసి శోభ, తదితరులు పాల్గొన్నారు.


# చొప్పదండి వార్త



## రుణమాఫీ రైతు ఖాతాలో జమ

**- రైతులు తిరిగి రుణాలు పొందవచ్చు**

**- సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి**



**చొప్పదండి ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం లిమిటెడ్ చొప్పదండిలో గతనెల 30నతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత రుణమాఫీలో పథకంలో బాగంగా డబ్బులు విడుదల చేసిన దానిలో మన సంఘంలో 188 మంది రైతులు మాఫీ డబ్బులు 1,81,153,621 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని సింగిల్ విండో చైర్మెన్‌వెల్మ మల్లారెడ్డి ముఖ్య కార్యనిర్వహాణాధికారి కల్లెం తిరుపతి రెడ్డి తెలిపారు. మొదటి విడత రుణమాఫీ 450 మందికి 2,30,64,222 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కట్ ఆఫ్ తేదిలోగా రైతులు 1161 మందికి గాను రెండు విడుతల్లో 633 మందికి రుణమాఫీ కావడం జరిగిందని తెలిపారు. పంట రుణం మాఫీ అయిన ప్రతి రైతు సంఘంలో మళ్లీ పంట రుణం తీసుకోవాలని సోసైటి అద్యక్షులు వెల్మ మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట సోసైటి కార్యదర్శి కల్లెం తిరుపతి రెడ్డి ఉన్నారు.

## బాద్యతలను నిర్వర్తిస్తే గుర్తింపు లభిస్తుంది

**- మండల వైద్యాధికారి డా. శైలేందర్**



**చొప్పదండి ప్రభాతవార్త:** ఉద్యోగులు తమ బాద్యతలను తప్పకుండా నిర్వర్తిస్తే సమాజంలో వారికి సముచిత గుర్తింపు లభిస్తుందని మండల వైద్యాధికారి డా. శైలేందర్, డా. రాజేందర్‌లు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ప్రాథమిక ఉన్నత ప్రభుత్వ ఆసుపత్రిలో సిహెచ్‌ఒగా విధులు నిర్వర్తించి బదిలిపై కరీంనగర్‌కు వెళ్తున్న ప్రసాద్‌ను వారు ఘనంగా సన్మానించి మాట్లాడారు. ప్రసాద్ తన ఉద్యోగ జీవితంలో మంచి గుర్తింపును సంపాదించుకోవడం హర్షనియమని అన్నారు. ప్రభుత్వం చెపట్టే ఎన్నో ఆరోగ్య పథకాలలో ఆయన చురుకుగా వ్యవహారించి సిబ్బందితో బేష్ అనిపించుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనను ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సన్మానించి సేవలను కొనియాడారు.

## మోటరు సైకిల్ అదుపుతప్పి వ్యక్తి మృతి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో ఒక వ్యక్తి నడుపుతున్న మోటర్ సైకిల్ అదపుతప్పి మృతి చెందినట్లు ఎస్సై జి అనూష తెలిపారు. వెదురుగట్ట గ్రామానికి చెందిన జిల్లా శంకరయ్య (52) తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా గతనెల 30న హెచ్‌ఎఫ్ డిలక్స్ మోటర్ సైకిల్‌పై అదుపుతప్పి పాత ఎల్లమ్మ గుడివద్ద ప్రమాదవశాత్తు పడిపోయాడు. తలకు తీవ్ర రక్తస్రావం కాగా అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకువెళ్లే సరికి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు మృతుని బార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బిజేపి మండల ఉపాధ్యాక్షుని మృతి పట్ల సంతాపం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని వెదురుగట్ట గ్రామానికి చెందిన బిజేపి మండల ఉపాధ్యాక్షులు జిల్లాల శంకరయ్య ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో అదుపుతప్పి మృతిచెందగా బిజేపి నాయకులు బౌతికకాయన్ని సందర్శించి సంతాపం తెలిపారు. ఈ మేరకు బిజేపి జిల్లా అద్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మండలశాఖ అద్యక్షులు మావురం సుదర్శన్‌రెడ్డి, తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి, బొంగొని తిరుపతిగౌడ్, బద్దెనపల్లి తిరుపతి, గుంట రవి, గంకిడి వెంకటరమణరెడ్డి, అంజయ్య పలువురు సినియర్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాలలో మృతిచెందిన మృతుల కుటుంబాలను చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పరామర్శించి ఓదార్చారు. ఈ మేరకు మండల పరిదిలోని దేశాయిపేట, ఆర్నకొండ, వెదురుగట్ట, గ్రామాలలో అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ఓదార్చారు. వారి మృతిపట్ల సంతాపాన్ని దిగ్భ్రాంతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మినుపాల తిరుపతిరావు, బందారపు అజయ్‌కుమార్, వెల్మ నాగిరెడ్డి, గాండ్ల లక్ష్మన్, స్వామిరెడ్డి, చీకట్ల రాజశేఖర్, దీకొండ కుమార్, సిపెల్లి గంగయ్య, మామిడి రాజేశం, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్**

**మానకొండూర్, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ వేతనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంద ర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభత్వం ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. ఉపాధిహామీ కూలీలకు గత సంవత్సరంలో 6వారాలు చేసిన డబ్బులు కూడా ఇప్పటికి రాకపోవడం శోచనీయం అన్నారు. ఉపాధి హామీ కూలీలకు 3, 4నెలలుగా కూలీ డబ్బులను ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. ఉపాధిహామీ కూలీలు ఎండనక, వాననక పనిచేసిన రోజు కూలీ 100రూపాయలు మించి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ కూలీలకు పనిచేసే చోట సౌకర్యం కల్పించాలని నిబంధనలు ఎక్కడ అమలు కావడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలీ 600రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజల్, గ్యాస్ ధరలను రోజురోజు పెంచుతున్నారని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెరిగిన ధరలతో వ్యవ సాయ కూలీలు ఉపాధిహామీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పిల్లలకు ఫీజులు, హాస్పిటల్ చార్జీలు, కట్టుకోలేక పూట గడవక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైన ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కారం చేయాలని లేదంటే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



## మార్కెట్ కమిటి చైర్మెన్‌ను సన్మానించిన మాజీ సర్పంచ్‌లు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్‌ను మాజీ సర్పంచ్‌లు పలువురు ఘనంగా సన్మానించారు. ఆయనతోపాటు పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పురం రాజేశం, మునిగాల సుదీష్ణ సుధాకర్‌గౌడ్ నెరుమట్ల మల్లేశం, కొత్తూరి శంకరయ్య, ఎన్నం మనోహర్, తొట్ల తిరుపతి, గజ్జెల మొగిలి, బత్తిని బుచ్చయ్య, పట్టణ కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

## - మున్సిపల్ సమావేశంలో చైర్ పర్సన్ మాధవి

వేములవాడ, ప్రభాతవార్త.

సీజనల్ వ్యాధులు ప్రబలకుంఅ చర్యలు తీసుకోవాలని వేములవాడ మునిసపల్ చైర్ పర్సన్ మాధవి అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో కలిసి బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల గురించి తీసుకోవాల్సిన తగు జాగ్రత్త చర్యలపై చర్చించారు. వర్షం వల్ల దెబ్బ తిన్న రోడ్లను మరమ్మత్తులు చేసేందుకు చేయాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు. ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు, విద్యార్థినీ, విద్యార్థులకు దేశ భక్తిని పెంపొందించే విధంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో కోరుట్ల బస్టాండ్ నుంచి చెక్కపల్లి జంక్షన్ వరకు, చెక్కపల్లి జంక్షన్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు, పోలీస్ స్టేషన్ నుంచి బద్ది పోచమ్మ దేవాలయం వరకు, బద్ది పోచమ్మ దేవాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు, అంబేద్కర్ విగ్రహం నుంచి అమరవీరుల స్థూపం బ్రిడ్జి వరకు, మొత్తం అన్ని కూడళ్లల్లో 5లక్షల రూపాయల నిధులతో మైక్కులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే వార్డులలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి మంగళవారం శుక్రవారం మున్సిపల్ సిబ్బందిచే డ్రై డే కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, మున్సిపల్, శానిటేషన్ సిబ్బందిచే కూడా వార్డులలో పేరుకుపోయిన రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తా చెదారాన్ని తొలగించి క్లీన్ చేయిస్తున్నామని, ఫాగింగ్ యాంటీ లార్వా స్ప్రే చేయిస్తున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఏమైనా ఇబ్బంది ఉంటే కౌన్సిలర్ దృష్టికి గానీ, అధికారుల దృష్టికి గానీ తీసుకు వస్తే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్, వైస్ చైర్మన్ బింగి మహేష్, పాలక వర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, డిఇ తిరుపతి, ఎఇ నరసింహ స్వామి, టిపిఓ అన్సర్, మేనేజర్ సంపత్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.




# వేములవాడ వార్త

## లింగంపేట పాఠశాలలో బోనాల పండుగ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో లింగంపేట గ్రామంలో మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పోచమ్మ బోనాలు బుధవారం కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



విద్యార్థులు వివిధ వేషాధారణలో బోనాలతో ఊరేగింపుగా వచ్చి పోచమ్మ ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా పడాలని అమ్మవారిని కోరుకున్నారు. పోచమ్మ బోనాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు,పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు, పండగల వాటి విశిష్టతల పట్ల విద్యార్థినీ, విద్యార్థులకు చిన్న నాటి నుంచే అవగాహన కలుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు ఏనుగుల రేణుక, కముటం స్వప్న, మెంగలి కవిత, పాహిమా, ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజల సహకారం అవసరం

## - వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి

## - వట్టెములలో మీకోసం కార్యక్రమం

వేములవాడ, ప్రభాతవార్త.

శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజల సహకారం అవసరమని వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెముల గ్రామంఒలు మీ కోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి హాజరై ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంటల్ మోసాలు, సైబర్ నేరాలు, మహిళా చట్టాలు, షీ టీమ్స్, నూతన చట్టాలపై అవగాహన, సిసి కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా మోసపోతే 1930కి ఫిర్యాదు చేయాలని, గ్రామాల్లో సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామాల్లో ఎలాంటిసమస్యలున్న పోలీస్ స్టేషన్కు తెలియపరచాలని అన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని అన్నారు. 100 నెంబర్కు ఫోన్చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలోసిఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి తదితరులున్నారు.



## గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.

తెలంగాణ నూతన గవర్నర్గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ



స్వీకార మహోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గవర్నర్కు ఆది శ్రీనివాస్ పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## వామ్మో... చందుర్తి పల్లె ప్రకృతి వనం

### - మందుబాబులకు అడ్డ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ నిధులు రూపాయలు నాలుగు లక్షల 50వేలతో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం అడవిని తలపించే లాగా ఉంది. పల్లె ప్రకృతి వనం మెయింటెనెన్స్ ను గ్రామ పంచాయతీ పట్టించుకోకపోవడంతో మందుబాబులకు అడ్డగా మారింది. పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలు మొలకెత్తి నడవటానికి ఇబ్బందిగా మారింది. తెలంగాణ ప్రభుత్వం గ్రామానికి ఒక పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయగా, వీటి సంరక్షణ సరిగా లేకపోవంతో చూడటానికి పల్లె ప్రకృతి వనాలు అందవికారంగా కనబడుతున్నాయి. చందుర్తి పల్లె ప్రకృతి వనం పక్కన శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతుంది. పల్లె ప్రకృతి వనానికి విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో ఎండకాలం మొక్కల సంరక్షణకు ఇబ్బంది తలెత్తుతుంది. ఇటీవల పల్లె ప్రకృతి వనం ప్రధాన గేట్కు తాళం కూడా వేశారు. ఇప్పటికైనా ఈ పల్లె ప్రకృతి వనాన్ని వినియోగంలోకి తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, పల్లె ప్రకృతి వనంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఎఎస్పీ విచారణ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో రొండి బాలవ్వను కులం పేరుతో దూషించిన ఇదే గ్రామానికి చెందిన పులి వికాస్పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా, వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. అలాగే కొత్తపేట గ్రామంలో ప్రవీణ్ను దూషించి ప్రసాద్, స్వామిలపై అట్రాసిటీ కేసు నమోదు కాగా, ఎఎస్పీ విచారణ చేపట్టారు. ఎఎస్పీ వెంట చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు.



## దర్మారంలో పోలీసుల కార్డన్ సర్చ్

నడికూడ,ప్రభాతవార్త:

హన్మకొండ జిల్లా నడికూడ మండలం దర్మారం గ్రామంలో బుధవారం ఉదయం పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు.వరంగల్ సీపి అంబర్కిషోర్ జ ఐపిఎస్ ఆదేశాల మేరకు పరకాల ఎసీపి కిషోర్కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.సరైన పత్రాలు లేని 28 టూ వీలర్స్,మూడు ఆటోలకు 13,100 రూపాయల జరిమానా విధించారు.రెండు బెల్ట్ షాపుల వద్ద 4950 రూపాయల విలువ గల మద్యాన్ని స్వాదీనం చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనంతరం గ్రామంలో కార్యక్రమం ఏర్పాటు చేసి ఏసిపి మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

# అపరిశుభ్రంగా ఉన్న హోటళ్లపైన చర్యలు

**- నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే వాటర్ ప్లాంట్లను సీజ్ చేస్తాం**

**- జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారిణి అమృతశ్రీ**

*మంథని - ప్రభాతవార్త*

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆహార పదార్థాలు తినుబండారాల దుకాణాలు, హోటళ్ల వద్ద నిర్వాహకులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా వాటర్ ప్లాంట్ల నిర్వాకులు పూర్తిగా ప్రభుత్వ నిబంధనల మేరకు నీటి విక్రయాలుచేయాలని నిబంధనలను విస్మరించే వాటర్‌ప్లాంట్లను సీజ్ చేస్తామని పెద్దపల్లి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అమృత శ్రీ అన్నారు. బుధవారం ' ప్రభాతవార్త ' తో ఆమె మాట్లాడారు. మంథని పట్టణంలోని హోటళ్లలో, తినుబండారాల్లో, వాటర్ ప్లాంట్ల వద్ద ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వాహణ జరుగుతున్నట్లు తమ దృష్టికీ వచ్చిందని త్వరలో తాము తనిఖీలు నిర్వహించనున్నామని ఆమె తెలిపారు. హోటళ్ల యజమానులు ఏరోజు తినుబండారాలు ఆదేరోజు తయారు చేయాలని నిల్వ ఫ్రిజ్‌లో ఉంచకూడదన్నారు. తప్పని సరిగా తలపైన రౌండ్ క్యాప్, చేతికి గ్లౌజ్, మాస్క్ పెట్టుకోవాలని హోటల్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని ఆమె సూచించారు. ఏరోజు నూనె అదేరోజు ఉపయోగించాలి నిన్నటి నూనెను ఈరోజు ఉపయోగించే వారిపైన చర్యలు ఉంటాయన్నారు. ఆహార పదార్థాలు కవర్‌లోపల ఉండాలని ఆరుబయట ఉంచకూడదన్నారు. ఈగలు,దోమలు వాలకుండా చర్యలు తీసుకోవాలని ప్రతి హోటల్‌లో ఇద్దరు శిక్షణ పొందిన సిబ్బంది ఉండాలని ఆమె అన్నారు.



నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిపైన చర్యలు తీసుకోవటమే కాకుండా రూ.2లక్షల వరకు జరిమాన విధించే అవకాశాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. అదేవి ధంగా వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు మినరల్ వాటర్‌ను పంపిణీ చేయాలని చాలా మంది జనరల్‌వాటర్‌ను మినరల్ వాటర్‌గా సరఫరా చేస్తున్నారని అలాంటి వారిపైన చర్యలు తీసుకోవటమే కాకుండా వాటిని సీజ్‌చేయటం జరుగుతుందన్నారు. రోడ్డుపైన వాటర్‌ప్లాంటుకు సంబంధించిన ట్యాప్‌లను బిగించి నీటిని విక్రయించరాదదని అలాంటి వాటర్‌ప్లాంట్లపైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. వర్షాకాల సీజన్‌లో ప్రజలు సైతం అ ప్రమత్తంగా ఉండాలని వాటర్ ప్లాంట్ల వద్ద నీటి శుభ్రతను చూసి నీటిని కొనుగోలు చేయాలని నాణ్యమైన నీటి కోసం నిర్వాహకులను అడుగాలని ఆమె సూచించారు. త్వరలో మంథని పట్టణంలో హోటళ్లను, వాటర్‌ప్లాంట్లను తనిఖీ చేస్తామని ఆమె వెల్లడించారు.




## ఇండ్ల స్థలాలకై ఇందిరాగాంధీకి పాత్రికేయుల వినతిపత్రం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఇళ్ల స్థలాల సాధన కోసం జగిత్యాల పాత్రికేయులు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఇందిరాగాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.అనంతరం అర్బన్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా ఐజెయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా పాత్రికేయ రంగంలో ఉంటూ ప్రజా సమస్యల



పరిష్కారం కోసం కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇప్పటి వరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు ప్రభుత్వపరంగా దక్కాల్సిన ఇళ్లస్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎంతో మంది ప్రజాప్రతి నిధులకు,అధికారులకు వినతిపత్రాలు సమర్పించి వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వపరంగా ఇంత వరకు ఏ ఒక్క జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలను కేటాయించలేదన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారని ఇప్పటికైనా ఇందిరమ్మ రాజ్యంలో పాత్రికేయులు ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా ప్రజాప్రతినిధులు,అధికారులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు,ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా పాల్గొన్నారు

## అనుమతులు లేని వాటర్ ప్లాంట్లపైన చర్యలు తీసుకోండి

**- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సిపిఎం నాయకులు**

*మంథని - ప్రభాతవార్త*

మంథని పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి అనుమతులు లేకుండా నాణ్యతా లోపంతో వాటర్‌ప్లాంట్లను నడిపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వాటర్‌ప్లాంట్ల యజమానులపైన అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్ బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఫిర్యాదు చేశారు. మంథనికి వివిధ కార్యాక్రమాలపై వచ్చిన కలెక్టర్‌ను కలిసిన వారు మంథని పట్టణంలో వాటర్ ప్లాంట్లు అనుమతులు లేకుండా నాణ్యత లోపంతో నీటిని సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వీటిపైన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదు కోరారు. మంథని పట్టణంలో 8 వాటర్ ప్లాంట్లు ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండి నిర్వహిస్తున్నను ప్రభుత్వ అధికారులు పట్టించుకోవటం లేదని. ఈ వాటర్ ప్లాంట్లలో మినరల్ వాటర్ పేరుతో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే విధంగా కెమికల్స్ వాడుతున్నట్లు వారు పేర్కొన్నారు. వాటర్‌ప్లాంట్లలో పరిశుభ్రత పాటించకుండా వాటర్ క్యాన్లను శుభ్రం చేయకుండా పాకురు పట్టిన క్యాన్లతోనీటిని సరఫరా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇక్కడ ఐఎస్ఐ స్టాండర్డ్ పాటించకుండా వాటర్ బాటిళ్లను తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారని వీటిపైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఆయన వెంట సిపిఎం నాయకులలు గొర్రెంకల సురేష్, బాపు, రవి ఉన్నారు.



## ఇల్లుకూలిన భాదితునికి ఆర్థిక సహాయం

*మంథని - ప్రభాతవార్త*

గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మంథని పట్టణంలోని 7వ వార్డులోని ఉస్మాన్‌పురకు చెందిన శైనాజ్ ఇల్లు కూలిపోగా బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్‌తో పాటు కౌన్సిలర్లు ఇంటిని పరిశీలించి భాదితురాలికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. వర్షానికి కూలిన ఇంటిని వైస్ చైర్మన్‌తో పాటు మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ పరిశీలించి ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం తాహసీల్దార్‌ర రాజయ్య దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నుండి తక్షణమే ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితురాలికి అవసరాల దృష్ట్యా తక్షణ సహాయం కింద మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్లు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె పద్మరమేష్, నక్క నాగేంద్ర శంకర్, వేముల లక్ష్మీ సమ్మయ్య, వికె రవి, కాంగ్రెస్ నాయకులు ఎండి వలీ, ఎండి మహబూబ్, ఎండి అప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు సమిష్టిగా కలిసి పనిచేయాలి

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, జూలై 31 ప్రభాతవార్త :*

పధో న్నతి పొందిన ఉపాధ్యా యులు హైదరా బాద్ వెళ్లే అభినందన సభకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదే శించారు. ముఖ్యమంత్రి పాల్గొనే అభినందన సభ హైద రాబాద్‌లో ఆగస్టు 2న జరగనున్న నేపథ్యంలో ఆదిశగా సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తన చాంబర్‌లో అభినందన సభ సందర్భంగా చేపట్టే ఏర్పాట్లపై నియమించిన అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు పధోన్నతులు కల్పించడంతో జిల్లానుంచి 581మంది పధోన్నతి పొందిన ఉపాధ్యాయులు ఆగస్టు 2న హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో ఏర్పాటు చేసే అభినందన సభకు పధోన్నతి పొందిన ఉపాధ్యాయులు వెళ్లవలసి ఉన్నందున ఆర్‌టీసీ బస్సుల ఏర్పాటు, లైజన్ అధికారుల నియామకం,

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా డిపివో రఘువరన్**

*భీమారం,ప్రభాతవార్త :*

భీమారం మండల కేంద్రంలో గత పది పదిహేను రోజుల నుండి అత్యధికంగా డెంగ్యూ జ్వరాలు రావడంతో డిపివో రఘువరన్ జ్వరాలు వచ్చిన వారి ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు.రఘువరన్ మాట్లాడుతూ ఇటీవల వారం పదిరోజులు వరుసగా కురిసిన వర్షాలకు ఇంటి పరిసరాలలో నిలిచి ఉన్న నీరుకు దోమలు



చేరి లార్వా తయారవుతుంది.దాని వల్ల డెంగ్యూ మలేరియా,టైఫాయిడ్ వైరల్ ఫీవర్స్ బారిన పడుతారని వాటిబారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కచ్చితంగా తమ యొక్క వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.డ్రైనేజీలో చెత్త వేయకుండా,గ్రామ పరిపాలన సిబ్బంది ఎప్పటికప్పుడు డ్రైనేజీలోని చెత్తను తీసి వేయాలని తెలియజేశారు.ఈ పర్యవేక్షణలో భాగంగా డిఎల్పీవో శంకర్,యంపిడివో పద్మావతి,యంపివో నీలిమ,పిహెచ్‌సి రామ,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరణ్‌రావు,కార్యదర్శి లక్ష్మి,ఎఎన్ఎం సుమలత,ఎంఎల్‌హెచ్‌పి సిద్దార్థ,కరాబోర్ వనిత,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గడువులోగా సిఎంఆర్ బియ్యాన్ని అందించాలి

### - అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గడువు ముగియక ముందే వెంటనే ప్రభుత్వానికి సిఎంఆర్ బియ్యాన్ని



అందించాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సూచించారు. సిఎంఆర్ ఖరీఫ్ 2023-24 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వానికి అందించాల్సిన సిఎంఆర్ రైస్‌పై జిల్లాలోని రా రైస్ మిల్లుల నిర్వాహకులతో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో 66 మంది రైస్ మిల్లర్లకు గాను కేవలం 32 మంది మాత్రమే హాజరయ్యారు. దీంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైతే బియ్యం అందించలేదు, వారి మిల్లు నుంచి ధాన్యం వెంటనే వేరే రైస్ మిల్లుకు బదిలీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్, ఎన్ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాయపడి చికిత్స పొందుతున్న కార్మికులకు జిఎం పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిలో పైకప్పు కూలి గాయపడి



చికిత్స పొందుతున్న కార్మికులను బుధవారం జిఎం చింతల శ్రీనివాస్ పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులు సంపత్ కుమార్, శంకర్, నోయల్‌తో జిఎం మాట్లాడారు. త్వరలో కోలుకోవాలని, ధైర్యంగా ఉండాలని కోరారు. వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.

## నేషనలిస్ట్ కాంగ్రెస్‌లో చేరిన గోలివాడ

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఎస్పీ రామగుండం నియోజక వర్గ మాజీ ఇన్‌ఛార్జి, కాంగ్రెస్ సేవా దళ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు గోలివాడ ప్రసన్నకుమార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని ఎన్‌సిపి పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ సమక్షంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సునీల్ జాదవ్ గోలివాడ ప్రసన్న కుమార్‌కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎన్‌సిపి పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసి, రాష్ట్రంలోని ఇతర పార్టీలకు ప్రత్యామ్నాయ శక్తిగా తయారు చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు.




## 9న ఎంఆర్‌పిఎస్ ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఆగస్టు 9న ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి దుర్గా




ప్రసాద్ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఢిల్లీలో మాదిగల మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి మాదిగలు, విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణకు తాము అనుకూలమని చెప్పిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. కాలయాపన లేకుండా తక్షణమే వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని చేపట్టే మహా ధర్నాకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మాదిగలు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలోజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగరపు మల్లేశం, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి లక్ష్మణ్, పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌ఛార్జి పెర్క నెహ్రూ తదితరులున్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్ట్ అక్రమం

### - సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల అరెస్ట్ అక్రమం అని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్నాకు తలపెట్టిన



కార్మికులను ప్రభుత్వం నిర్బంధించి పోలీసులచే అరెస్ట్ చేయించడాన్ని తప్పుపట్టారు. ప్రభుత్వ చేతగాని తనానికి ఈ అక్రమ అరెస్టులు నిదర్శనమని విమర్శించారు. పిల్లలకు, విద్యార్థులకు అన్నం మధ్యాహ్న భోజన కార్మికులు అందించినప్పటికీ నెలలకు నెలలు బిల్లులు, జీతాలు చెల్లించకపోతే ప్రభుత్వాన్ని అడిగేందుకు ధర్నా చేపట్టేందుకు సిద్ధమైన ధర్నాకు రాకుండా ఇంటి వద్దనే అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. సిఎం ప్రకటించిన హరే రామ హరే కృష్ణ స్వచ్ఛ సంస్థకు మధ్యాహ్న భోజనాన్ని అప్పజెప్పడం విరమించుకొని, కార్మికులకు పది వేల రూపాయల జీతం ఇచ్చి, నిత్యవసర వస్తువులు మొత్తం సప్లై చేయకుంటే కార్మికులు అనేక ఆందోళనలు చేయాల్సి వస్తుందని, దసరా పండుగ వరకు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోకపోతే మరో సమ్మె కూడా రాష్ట్ర వ్యాప్త మధ్యాహ్న భోజన కార్మికులు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.

## జిల్లా ఇంచార్జి పంచాయతీ అధికారిగా రఘువరన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి ఓ. దేవరాజు, సెలవుపై వెళ్లినందున జెడ్పి డిప్యూటీ సిఈవో రఘువరన్‌ను నియమిస్తూ బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.స్థానిక సంస్థ జెడ్పి డిప్యూటీ సిఈవో రఘువరన్ పంచాయతీ అధికారిగా ఎఫ్ఏసి ఇంచార్జీగా బాధ్యతలు స్వీకరించారు.

## అంగన్వాడీ పిల్లలకు భద్రతకై అవగాహన

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కండ్లపల్లి అంగన్వాడీ 2వ



సెంటర్‌లో పిల్లలకు విద్య నేర్పడంతో పాటు ఆడపిల్లలు తమ భద్రతకై బయట వ్యక్తులతో ఎలా మెలగాలో అందులో భాగంగా బ్యాడ్ టచ్ గుడ్ టచ్ గురించి కిషోర బాలికలకు ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ టీచర్ శ్రీలత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడీలో పిల్లలకు విద్యను నేర్పడంతో పాటు ఎలా జాగ్రత్త పడాలో అవగాహన సూచనలు ఇస్తున్న శ్రీలత మేడంను మండల సూపర్వైజర్ నీలిమ అభినందించారు.

## నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై రివ్యూ నిర్వహించిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పెండింగ్ ధరణి దరఖాస్తులపై జిల్లాలోని తహశీల్దార్లతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించాలని, అదే సమయంలో ఎక్కడ పొరపాటు కాకుండా జాగ్రత్త వహించాలని, మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులకు అనుగుణంగా బృందాలను ఏర్పాటు చేసుకొని, ప్రణాళిక ప్రకారం దరఖాస్తులు పరిష్కరించాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో పెండింగ్ తక్కువగా ఉన్న మండలాలు వారి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న తహశీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ ధరఖాస్తుల గడువులోగా పరిష్కరించేందుకు అవసరమైన వివిధ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, సంబంధిత అధికారులున్నారు.



# బెత్తంపట్టి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే వెట్టి చాకిరి

**- బాలల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం ప్రభుత్వం చట్టాలు చేసిన



అవి అమలు కావడం లేదు. విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా బుద్ధులు చెప్పి, వారిని ఉన్నత శిఖరాలకు ప్రోత్సహించి, అధిరోహించాల్సిన ఉపాధ్యాయులు అభం శుభం తెలియని విద్యార్థులను బెత్తం పట్టి మరి పాఠశాలల్లో వెట్టి చాకిరి చేయిస్తూ ఇష్టానుసారంగా ప్రవరిస్తున్న సంఘటన సుల్తానాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... పట్టణంలోని స్థానిక మున్సిఫ్ కోర్టు ముందు గల ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర, బాలికల హైస్కూల్ పాఠశాలలో విద్యార్థులు బుధవారం ఉదయం పాఠశాలలోని గేట్ వద్ద పారతో చదును చేస్తూ మరికొందరు విద్యార్థులు అట్టి మట్టిని వేరే ప్రదేశంలో పోస్తున్న సంఘటన విలేఖరి కెమరాకు చిక్కింది. దాదాపు విద్యార్థులు గంటకు పైగా పాఠశాల గేట్ ముందు మట్టిని చెక్కి వేరే ప్రదేశంలో పోస్తుండగా, వార్త విలేకరిని చూసి అక్కడి నుంచి పాఠశాలలోకి వెళ్లిపోయారు. పాఠశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పేరు మీద నిధులు కేటాయించి, పాఠశాలల్లో అన్ని మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నప్పటికీ పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం ఇలా విద్యార్థులతో పనులు చేయించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత విద్యా శాఖ అధికారి పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకొని, ఇలాంటి సంఘటనలు మరాల పునారవృతం కాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# రాష్ట్రంలో క్రీడా పాఠశాలను అభివృద్ధి పరచండి

**- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు క్రీడలను పిల్లలకు అందించాలి**

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అసెంబ్లీలో ప్రస్తావన**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్రంలో క్రీడా పాఠశాలను అభివృద్ధి పరచాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అసెంబ్లీలో ప్రస్తావించారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న స్పోర్ట్స్ స్కూల్‌లో ఇంటర్ వరకే చదివిస్తున్నారని, స్కూల్ నుంచి బయటకు వెళ్లగా వారిని పట్టించుకోవడం లేదని అన్నారు. క్రీడాకారులను మెడల్స్ సాధించడానికి అవసరం అయిన ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి క్రీడాకారులను గుర్తించాలని, వారు ఎదిగేందుకు ప్రభుత్వం నుంచి సహాయం చేయాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా ఎంక్రేజ్ చేయడం వల్లే గుత్తా జ్వాల, సానియా మీర్జా లాంటి క్రీడాకారులు తయారయ్యారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రైవేట్ స్కూల్‌లో స్పోర్ట్స్ పీరియడ్ ఖచ్చితంగా జరిగేలా చూడాలని అన్నారు. గ్రౌండ్ లేని స్కూల్‌పై, పిటిలు లేని స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. రామగుండం నియోజక వర్గంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కరీంనగర్‌లో ఉన్న స్టేడియంను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి పరచాలని కోరారు.



# విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

రైతుల వ్యవసాయ భూముల్లో గల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తండా ఉండాలని విద్యుత్ శాఖ డీఈ తిరుపతి, ఏడీఈ మనోహర్‌లు పేర్కొన్నారు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో బుధవారం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా మోటర్ల స్టార్టర్‌లకు ఇనుప డబ్బాలు వాడవద్దని, ప్లాస్టిక్ డబ్బాలు మాత్రమే వాడాలని సూచించారు. అలాగే రైతులకు, ప్రజలకు, సలహాలు,సూచనలతో పాటు ప్రమాదాలకు గురికాకుండా ఇంటి ఆవరణలో ఇనుప వాయిర్‌లు కట్ట కూడదని, రైతులు మోటర్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని తెలిపారు. రైతులు మాట్లాడుతూ.. మా గ్రామానికి విద్యుత్ అధికారులు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి గత సంవత్సరంలో రూ. కోటి 25 లక్షలు మంజూరు కాగా, ఆ నిధులతో ఊరిలో కరెంటు సమస్య తలెత్తకుండా పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే రైతులు ఎన్ని బోర్లు వేసుకున్న సరైన నీళ్ళు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉన్న వరద కాలువకు డిటిఆర్‌లు పెట్టుకునేందుకు అధికారులను, ప్రభుత్వాన్ని రైతులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది నవీన్, అజయ్, మధు, పిఏసిఎస్ చైర్మన్ కేసిరెడ్డి నవీన్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాస్, విడిసి అధ్యక్షుడు బండ శ్రీనివాస్, రైతులు ప్రదీప్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, భూమారెడ్డి, దిలీప్ గౌడ్, కుంట గంగారెడ్డి, నరేష్, మాసం సర్పంచ్, జరుపుల రవి, రాజు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



# భూ సంబంధిత పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్**

**- ముత్తారం తహాశీల్దార్ కార్యాలయం తనిఖీ**

**- వన మహోత్సవంలో మొక్క నాటిన అదనపు కలెక్టర్**

ముత్తారం, ప్రభాతవార్త.

మండలంలో భూ సంబంధిత పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్



లాల్ ముత్తారం తహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు, భూసేకరణ, వివిధ సర్టిఫికేట్ల జారీ అంశాలపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్ర స్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి, పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని అన్నారు. మీసేవా కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికేట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి, సంబంధిత సర్టిఫికేట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం తహాశీల్దార్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం కార్యక్ర మం కింద అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో ముత్తా రం మండల తహాశీల్దార్ సుమన్‌తోపాటు రెవెన్యూ అధికారులున్నారు.

# పాఠశాల విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

మంథని రూరల్ - ప్రభాతవార్త

వర్షాకాలం నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం మంథని మండలంలోని



ఖాన్‌సాయిపేట, అడవిసోమన్‌పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలతో పాటు వెంకటాపూర్ గ్రామంలోని జ్యోతిరావు ఫూలే పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలల్లోని మైదానాల్లో వర్సపు నీరు నిల్వ ఉండకుండా గ్రౌండ్‌ను లెవలింగ్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వార చేపట్టిన అభివృది పనులను పాఠశాలలోని టాయిలెట్లను, బోజనశాలలను ఆయన తనికీ చేశారు. అనంతరం తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపైన ఉపాధ్యాయులు శ్రద్ద వహించాలని విద్యార్థులకు తప్పనిసరిగా చదవటం రాయటం, బేసిక్ మాథ్స్ రావాలన్నారు. అడవిసోమన్‌పల్లి పాఠశాలలో కాపౌండ్‌వాల్ గేట్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆరెంద గ్రామ శివారులోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల సమీపంలోశిథిలావస్థలో ఉన్న పాత భవనాన్ని కూలి ్చవేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎంపిడివో పూర్ణచందర్, పిఆర్ డిఈ నవీన్, ఏఈ అనుదీప్ తదితరులు ఉన్నారు.